ప్రజాశక్తి
శుక్రవారం 4 ఆగస్టు 2023
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

సీ ప్లేన్... క్రూయిజ్ టర్మినల్‌కు...

సర్వేలతో కాలయాపన?

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

వైజాగ్ పోర్టు నుంచి పర్యాటకుల కోసం వస్తాదని అంతా ఎదురుచూస్తోన్న సీ ప్లేన్, క్రూయిజ్ టర్మినల్ (పర్యాటక నౌక) విషయంలో కేంద్రం మీనమేషాలు లెక్కిస్తోంది. సర్వేల పేరుతో కాలయాపన చేసేదిశగా అడుగులు వేస్తున్నట్లు తాజాగా పార్లమెంట్‌లో జరిగిన చర్చ ద్వారా వెల్లడవుతోంది. బిజెపికి చెందిన రాజ్యసభ సభ్యులు జివిఎల్ ఇటీవల ఈ నౌక బెర్తు పనులు త్వరలోనే పోర్టులో పూర్తయి పోయి, నౌక కూడా వచ్చేస్తుందన్నట్లుగా ఈ ప్రదేశంలో పర్యటించి హడావుడి చేసిన సంగతి తెలిసిందే. కానీ ఔటర్ హార్బర్‌లో క్రూయిజ్ నౌక (సీ ప్లేన్) కోసం ఉద్దేశించిన టర్మినల్ పనులు మాత్రం ఒక కొలిక్కి వస్తున్నాయి. గురువారం రాజ్యసభలో జరిగిన ప్రశ్నోత్తరాల చర్చల్లో వైసిపి రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి ఈ అంశంపై కేంద్ర పర్యాటక శాఖ సహాయ మంత్రి అజయ్ భట్‌ను వివరణ కోరగా సీ ప్లేన్ సర్వీసులను విశాఖ పోర్టు నుంచి చేపట్టేందుకు గానూ సర్వే నిర్వహిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

5 ఏళ్ల క్రితమే క్రూయిజ్ టెర్మినల్‌కు అనుమతులు

విశాఖ ఔటర్ హార్బర్‌లో క్రూయిజ్ బెర్తు నిర్మాణానికి అనుమతులు 5 ఏళ్ల క్రితమే వచ్చాయి. సుమారు రూ.77 కోట్లు బెర్తు నిర్మాణానికి వ్యయం అవుతుందని వైజాగ్ పోర్టు ట్రస్ట్ (విపిటి) ప్రతిపాదించింది. దీంట్లో సగం అంటే రూ.38.50 కోట్లు పర్యాటక కేంద్ర మంత్రిత్వశాఖ వెచ్చించాల్సి ఉంది. మిగిలిన మొత్తం విపిటి తన సొంత నిధుల నుంచి ఖర్చుచేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్టుకు నౌకాదళం (ఈస్టర్న్ నేవల్ కమాండ్) ఆమోదం కూడా 2021లో ఇచ్చింది. పర్యావరణ అనుమతులూ ఉన్నాయి. 2023లోగా ఈ ప్రాజెక్టు పూర్తికావాల్సి ఉన్నా జరగలేదు. దీనికి సంబంధించిన ప్రశ్న సాయిరెడ్డి అడగ్గా 2020-21లో కోవిడ్ రెండు దశల కారణంగా పనులు జరగలేదని మాత్రం సమాధానం వచ్చింది. బెర్తు సిద్ధం అయినప్పటికీ సీ ప్లేన్ సర్వీసులు వస్తాయా? ఎప్పుడు ప్రారంభిస్తారు? అన్న వాటికి మాత్రం కేంద్రం నుంచి సమాధానం రాకపోవడం గమనించదగినది.

సమావేశంలో మాట్లాడుతున్న అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు

క్విట్ మోడీ- సేవ్ ఇండియాపై...

9న దీక్షలను జయప్రదం చేయండి

అఖిలపక్ష కార్మిక సంఘాల పిలుపు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ) : 'క్విట్ ఇండియా' స్ఫూర్తితో మోడీని గద్దె దింపి దేశాన్ని కాపాడుకోవటానికి కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు విశాఖ జిల్లా కేంద్రంలో ఈ నెల 9వ తేదీన చేపట్టే దీక్షను జయప్రదం చేయాలని అఖిలపక్ష కార్మిక సంఘాలు కోరాయి. ఈ మేరకు గురువారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో సమావేశమయ్యాయి. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు పడాల రమణ మాట్లాడుతూ, ఈ దీక్షల జయప్రదం కోసం ఈ నెల 5, 6 తేదీల్లో పరిశ్రమల వద్ద గేటు మీటింగ్‌లు, జనరల్‌బాడీ సమావేశాలు, పాదయాత్రలు, 7న స్కూటర్ ర్యాలీ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమాలలో కార్మికులు, ఉద్యోగులు ఐక్యంగా పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. మోడీ తొమ్మిదేళ్ల పాలనలో కార్మిక సమస్యలు ఏవీ పరిష్కారం కాలేదన్నారు. కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలన్న డిమాండ్‌ను పెడచెవిన పెట్టారని విమర్శించారు. స్కీమ్ వర్కర్లను పర్మినెంట్ చెయ్యాలని, విశాఖ స్టీల్‌ప్లాంట్, ఇతర కీలక రంగాలతో సహా

మిగతా 2లో..

బాలికపై అత్యాచారం కేసులో ఆటో డ్రైవర్‌కు 15 ఏళ్ల జైలుశిక్ష

వార్త 3లో..

'విద్యుత్' అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

వార్త 8లో..

డస్ట్ అలవెన్స్‌కు ఎన్‌టిపిసి కార్మికుల ఆందోళన

వార్త 5లో..

కెజిహెచ్‌లో ఎక్స్‌రే ఫిల్మ్స్ అందుబాటులో ఉంచాలి

సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు

ప్రజాశక్తి-విశాఖపట్నం: కెజిహెచ్‌లో ఎక్స్‌రే ఫిల్మ్‌లను అందుబాటులో ఉంచాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్‌చేశారు. కెజిహెచ్‌లో రోగులకు ఎక్స్‌రేలు తీసిన తరువాత ఫిల్మ్ ఇవ్వడంలేదని, స్మార్ట్ ఫోన్‌లో ఫొటోలు తీసుకొని వైద్యులకు చూపించమంటున్నారని పేర్కొన్నారు. ఆసుపత్రికి వస్తున్న రోగుల్లో అత్యధికులు పేదలు, నిరక్షరాస్యులని, ఎంతమంది స్మార్ట్ ఫోన్ కొనగలరని ప్రశ్నించారు. స్మార్ట్ ఫోన్లు లేని రోగుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. వెంటనే కెజిహెచ్‌లో ఎక్స్‌రే ఫిల్మ్‌లు అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, కెజిహెచ్ ఉన్నతాధికారులను డిమాండ్‌చేశారు. కెజిహెచ్‌లో మౌలి సదుపాయాలు పెంపుదలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని, అన్ని రకాల వ్యాధులకు పూర్తిగా మందులు అందించాలని కోరారు. కెజిహెచ్‌లో వైద్యులు, సిబ్బంది ఖాళీలను భర్తీచేయాలని, పెరుగుతున్న రోగుల సంఖ్యకు తగట్లు సిబ్బందిని పెంచాలని డిమాండ్‌చేశారు. కెజిహెచ్‌లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సెక్యూరిటీ, కాంట్రాక్టు సిబ్బందికి చట్టపరమైన వేతనాలు, సదుపాయాలు, సకాలంలో జీతాలు అందించే చర్యలు చేపట్టాలని కోరారు.

ముగిసిన ఎన్నికల కమిషన్ సమీక్షా సమావేశం

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ : ప్రత్యేక సంక్షిప్త ఓటర్ల జాబితా సవరణ -2024 కార్యక్రమంపై కేంద్ర ఎన్నికల కమిషన్ ఆధ్వర్యాన జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన రెండు రోజుల సమీక్ష సమావేశం గురువారం ముగిసింది. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్‌మీనా అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల కలెక్టర్లు హాజరయ్యారు. సమగ్రమైన ఓటర్ల జాబితాను నిర్ధారించడానికి, పాత వారి వివరాలు, కొత్తగా నమోదుకు తీసుకోవల్సిన చర్యలపై కలెక్టర్లకు ముఖేష్‌కుమార్ మీనా దిశా నిర్దేశం చేశారు. ఇంటింటికి ధ్రువీకరణ, యువ ఓటర్ల గుర్తింపు, అట్టడుగు వర్గాలకు రిజిస్ట్రేషన్ డ్రైవ్ వేగవంతం చేయడానికి పలు సూచనలు చేశారు. అట్టడుగు సమాజం, నిరాశ్రయులు మొదలైన వారిలో అర్హులైన సభ్యులందరినీ 100 శాతం చేర్చాలని చెప్పారు. ఈ సమావేశంలో సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ ధర్మేంద్ర శర్మ, సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితీష్ కుమార్ వ్యాస్, డిప్యూటీ ఎన్నికల కమిషనర్ హిర్దేష్ కుమార్, సీనియర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్‌ఎన్ బుటోలియా, ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్, సంజయ్ కుమార్, డిఆర్‌ఒలు పాల్గొన్నారు.

కోకింగ్ కోల్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడంపై...

గంగవరం పోర్టు చర్చకు సిద్ధమా?

విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో-కన్వీనర్ అయోధ్యరామ్ సవాల్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'అదానీ గంగవరం పోర్టులో అదానీ సమీప బంధువైన సిఇఒ దేవేంద్ర రక్కర్ మాట్లాడుతూ 'స్టీల్‌ప్లాంట్ నిజ విలువ (బుక్ వేల్యూ) పడిపోయింది, మా డబ్బులకు గ్యారెంటీ ఏమిటి? 5వేల టన్నులు మా దగ్గర పెట్టండి అనడం నిజం కాదా? చర్చకు సిద్ధమేనా?' అంటూ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో-కన్వీనర్ జెఅయోధ్యరామ్ గురువారం సాయంత్రం గంగవరం యాజమాన్యానికి సవాల్ విసిరారు. తమది బాధ్యతాయుతమైన కార్పొరేట్ సంస్థ అని ప్రకటించుకుని ఆర్ఐఎన్ఎల్ ముఖ్య కస్టమర్ అని చెబుతూనే స్టీల్‌ప్లాంట్‌ను ఇబ్బంది పెట్టాలని చూడడం తగదని పేర్కొన్నారు. నాలుగు నెలల్లో రూ.75కోట్ల వరకూ స్టీల్‌ప్లాంట్ నుంచి గంగవరం పోర్టుకు చెల్లింపులు జరిగాయని అయోధ్యరామ్, మిగతా ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులంతా మీడియాకు గురువారం సాయంత్రం వెల్లడించారు. స్టీల్‌ప్లాంట్‌లో 30వేల టన్నులే కోల్ ఉంది. ఇది ఇంకా 3 రోజులే వస్తుంది.. కానీ రూ.1000కోట్లతో స్టీల్‌ప్లాంట్ కొనుకున్న 2.30లక్షల టన్నుల కోల్ గంగవరం పోర్టులో ఎందుకు ఉంచుకున్నారని, ఆర్ఐఎన్ఎల్ తమకు కీలక కస్టమర్ అంటూనే ఇదేం పని? అంటూ ఆయన ప్రశ్నించారు. రోజుకు 16వేల టన్నులు సరఫరా చేసే కన్వేయర్‌లుంటే కేవలం రోజుకు 1300 టన్నులు ఇవ్వడం ప్లాంట్‌ను ఇరకాటంలో

మిగతా 2లో..

సిజిహెచ్‌ఎస్ హాస్పిటల్ కూల్చివేతపై నిరసన

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ : వాల్తేరు మానసిక వైద్య ఆరోగ్య కేంద్రం స్థలంలో ఉన్న సిజిహెచ్‌ఎస్ హాస్పిటల్‌ను మున్సిపల్ అధికారులు కూలద్రోయడాన్ని సిఐటియు విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు గురువారం సాయంత్రం హాస్పిటల్ ఎదుట సిఐటియు విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యాన నిరసన తెలిపారు. రోజుకు 300కు పైగా రోగులు తాకిడి ఉండే ఈ ఆసుపత్రిని తొలగించడం దారుణమన్నారు. మెంటల్ కేర్ యూనిట్‌ను ముఖ్యమంత్రి ఈ నెల 1న విశాఖ పర్యటనలో ప్రారంభిస్తారని రోడ్డు వెడల్పుకోసం సిజిహెచ్‌సి గోడ తొలగించాలని నోటీసులు ఇచ్చినా యాజమాన్యం పట్టించుకోలేదని పడగొట్టడం దుర్మార్గపు చర్య అన్నారు. విశ్రాంత ఉద్యోగులు మందులకోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు పి.గోపాలకృష్ణ, ఎంఆర్‌డి.రాజు, బి.లక్ష్మీపతి, ఎం.ప్రదీప్, జివిఎన్.చలపతి, కొండలరావు, సిఐటియు నాయకులు పి.మణి, కె.కుమారి, జెఆర్.నాయుడు, టి.నూకరాజు, పోతురాజు, పి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఐసి సౌత్ సెంట్రల్ జోనల్ టేబుల్ టెన్నిస్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఎల్‌ఐసి సౌత్ సెంట్రల్ జోనల్ టేబుల్ టెన్నిస్, షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విశాఖలోని స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో గురువారం ప్రారంభమయ్యాయి. జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాస్ పోటీలను ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీలకు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుండి 120 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎల్‌ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ శారదా ప్రసాద్‌దాస్, మార్కెటింగ్ మేనేజర్ శ్రీనివాసచక్రవర్తి, మేనేజర్ పర్సనల్ భగవాన్ ప్రసాద్, స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డు సభ్యులు జె.సురేష్, డివిఎస్‌వై.శర్మ, స్పోర్ట్స్ సెక్రటరీ బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి..

9న దీక్షలను జయప్రదం చేయండి

ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించే చర్యలు మోడీ ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. అసంఘటితరంగ కార్మికులందరికీ పిఎఫ్, ఇఎస్‌ఐ, పెన్షన్, ఆరోగ్య సౌకర్యాలతో కూడిన సామాజిక భద్రతా పథకాన్ని ప్రకటించాలని, కాంట్రాక్టు వర్కర్లకు సమానపనికి సమాన వేతనం చెల్లించాలని, కొత్త పెన్షన్ స్కీమ్‌ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించాలని, కనీస ఇపిఎస్ పెన్షన్‌ను రూ.9 వేలకు పెంచాలని డిమాండ్‌చేశారు.

ప్రభుత్వ విధానాల వల్ల ధరలు ఆకాశానికి అంటి, వేతనాలు పాతాళానికి పడిపోతున్నాయని, పేదరికం, ఆకలి, నిరుద్యోగం పెరుగుతోందని, సంపద మొత్తం అదాని, అంబాని వంటి కొద్ది మంది చేతుల్లో పోగుపడి ఆర్థిక సంక్షోభాలకు దారి తీస్తోందన్నారు. కార్మికులు, ప్రజల అసంతృప్తిని పక్కదారి పట్టించటానికి మోడీ ప్రభుత్వం మతాల వారీగా ప్రజలను నిట్టనిలువునా చీలుస్తోందని విమర్శించారు. మైనార్టీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, ఇతర సామాజిక తరగతులపై సంఘపరివారం నిత్యం దాడులు చేస్తోందన్నారు. బిజెపి ప్రభుత్వం కొనసాగితే మన పిల్లలెవరికీ ఉద్యోగాలు రావని, ప్రభుత్వరంగ సంస్థలన్నీ మూతపడి లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోతారని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవటానికి ప్రాంతీయ పార్టీలు మోడీ ప్రభుత్వంతో పోరాడటం లేదని, ఇటువంటి పరిస్థితులలో రాష్ట్ర ప్రయోజనాలను ప్రజలే కాపాడుకునేందుకు వచ్చే ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. అందుకు వేదికగా ఉండే క్విట్ ఇండియా స్ఫూర్తితో "క్విట్ మోడీ – సేవ్ ఇండియా" నినాదంతో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టే దీక్షలలో కార్మికులు, ఉద్యోగులు, రైతులు, శ్రమ జీవులంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఎఐటియుసి జిల్లా ఉప ప్రధానకార్యదర్శి ఎం.మన్మధరావు, జె.రామకృష్ణ, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కె.ఈశ్వరరావు, సిఎఫ్‌టియుఐ అఖిల భారత అధ్యక్షులు ఎన్.కనకారావు, కె.లక్ష్మి, ఎఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎ.శంకరరావు, ఐఎఫ్‌టియు నాయకులు కె.లక్ష్మి, బి.భూషణం, వైఎస్ఆర్‌టియుసి నాయకులు శశిభూషణ్, ఎఐఎఫ్‌టియు నాయకులు మణిరాజ్, రామచంద్రరావు, షాప్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు వై.రాజు, ఎపిఎంఎస్ఆర్‌యు నాయకులు కెవిపి చంద్రమౌళి, సిఐటియు నాయకులు ఎం.సూరీడు, జి.పోలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గంగవరం పోర్టు చర్చకు సిద్ధమా?

పెట్టడమేనన్నారు. కేవలం పోర్టుకు రూ.38కోట్లే బకాయి చెల్లించాల్సి ఉందన్నారు. స్టీల్‌ప్లాంట్ టర్నోవర్ రూ.30వేల కోట్లు ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకోకుండా గంగవరం యాజమాన్యం, ఆ సిఇఒ ఇలా వ్యవహరించడం క్షంతవ్యం కాదని, దీనిపై ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఎలాంటి చర్చకైనా సిద్ధమని అయోధ్యరామ్ తెలిపారు.

'దక్షిణ'లో కానరాని అభివృద్ధి : గండి బాబ్జీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖపట్నం) : దక్షిణ నియోజవర్గం ఎటువంటి అభివృద్ధికీ నోచుకోలేదని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ ఆరోపించారు. జివిఎంసి 31వ వార్డులోని సరస్వతి పార్కు నుంచి కొన్ని ప్రాంతాలలో పర్యటిస్తూ అభివృద్ధి జరగని పనులపై సెల్ఫీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దక్షిణ నియోజకవర్గంలో అనేక పాఠశాలలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. 30వ వార్డు కనకల దిబ్బలో ఒక సెల్ఫీ దిగారు. కనీస మౌలిక సదుపాయాలు లేవని, పారిశుధ్యం అధ్వానంగా ఉందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షుడు సారిపల్లి మహేష్, క్లస్టర్ ఇన్‌ఛార్జి వి.గాయత్రి, ఫణికుమారి, అట్టాడ అప్పారావు, కోడూరు కనకరాజు, పల్లా నగేష్, వెంకటాద్రి (నాని), నాగమణి, రమాదేవి, సాయి, ఎల్లాజీ, ఇలియాస్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఇగ్నో అడ్మిషన్ల గడువు పెంపు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)లో 2023 విద్యాసంవత్సరానికి గానూ వివిధ దూరవిద్యా కోర్సులతో పాటూ ఆన్‌లైన్ కోర్సులలో ప్రవేశాల గడువును ఈ నెల 10వ తేదీ వరకు పొడిగించినట్లు ఇగ్నో ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఉపాధి అవకాశాలు పెంచే కొత్త కోర్సులను ఇగ్నో అందిస్తోందని పేర్కొన్నారు. అడ్మిషన్లు ఆన్ లైన్ ద్వారా పొందాలని తెలిపారు. ఇగ్నో వెబ్‌సైట్‌లో ఉన్న అడ్మిషన్ల లింక్ https://ignouadmission.samarth.edu.in సంప్రదించాలని సూచించారు.

5న ఐఐపిఇ స్నాతకోత్సవం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఐఐపిఇ మూడో స్నాతకోత్సవాన్ని ఈ నెల 5వ తేదీన నోవోటెల్ హోటల్‌లో నిర్వహించనున్నట్లు ఐఐపి డైరెక్టర్ ప్రొఫెసర్ శాలివాహన్ తెలిపారు. ఆంధ్ర యూనివర్సిటీలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ (ఐఐపిఇ) భవనంలో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ గౌరవ శాస్త్రవేత్త ప్రొఫెసర్ అర్చన భట్టాచార్య ముఖ్య అతిథిగా హాజరై స్నాతకోత్సవంలో ప్రసంగిస్తారని తెలిపారు. స్నాతకోత్సవంలో 102 మంది బి.టెక్ విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. ప్రతి బ్రాంచ్ నుంచి అకడమిక్ ప్రతిభకు గాను ఇద్దరు విద్యార్థులకు బంగారు, వెండి పతకాలను అందించనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో డీన్ ప్రొఫెసర్ కె.విజయ కుమార్, అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ దీపక్ అంబన్ మిశ్రా, రిజిస్ట్రార్ శ్రీరామ్‌ఫాల్ ద్వివేది తదితరులు పాల్గొన్నారు.

పార్టీ విజయం కోసం శ్రమిస్తాను : గురువులు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : రానున్న ఎన్నికల్లో విశాఖలోని అన్ని నియోజకవర్గాల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులను, ఎంపీని గెలిపించేందుకు పూర్తి కృషి చేస్తానని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు చెప్పారు. మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ అభ్యున్నతికి పాటు పడతానన్నారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని వైసిపి విజయం కోసం కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీతంరాజు సుధాకర్, చెన్న జానకిరామ్, ఉరికూటి నారాయణ, కృపా జ్యోతి, బొండా ఉమామహేష్, కలదిండి బదిరీనాథ్, అల్లంపల్లి రాజబాబు పాల్గొన్నారు.

10న వారాహి యాత్ర

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : పవన్ కల్యాన్ చేపట్టిన వారాహి విజయ యాత్ర మూడో విడత ఈ నెల 10వ తేదీన విశాఖపట్నం నుంచి ప్రారంభం అవుతందని జనసేన నాయకుడు పీతల మూర్తియాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడో విడత యాత్ర 19వ తేదీ వరకూ కొనసాగుతుందని పేర్కొన్నారు. విశాఖలో భూకబ్జాలు, పర్యావరణాన్ని ధ్వంసం చేసిన ప్రాంతాలను పవన్ కల్యాణ్ పరిశీలిస్తారని తెలిపారు.

మహారాజశ్రీ నర్సీపట్నం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 36 / 2022 O.S. 199 / 2020

Between:
Velaga Manikyala Rao . . . . DHR/Plaintiff
And:
Dara Nookaraju . . .JDR/Defendant

వేలం ప్రకటన

పై నెంబరు అమలు బాకీ వగైరాలను రాబట్టే నిమిత్తం JDR తాలుకా ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్థిని వేలం కోరి DHR అమలు దాఖలు చేయగా శ్రీకోర్టు వారు వేలం నిమిత్తం తేది:22-8-2023న వాయిదా వేసియున్నారు. కావునా ఆసక్తి ఉన్నవారు సదరు వేలంలో పాల్గొని పాడుకోదలచిన వారు **తేది:22-8-2023న ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టులో హాజరు అయి వేలం పాడుకోనవలెను.

షెడ్యూలు

Visakhapatnam Dist Kotauratla sub registrar Kotauratla Mandal Pippalla Kothapalli Gram Panchayat Akasaheb peta Village S.No. 221/4, Assessment No. 240, D.No. 2-52, RCC Slabed House and vacant site of 220 Sq yards, 168.00 Sq Meters bounded by
East : House & Vacant site of Bangaru Chittamma
Sout : Main Road
West : House & Vacant site of Polavarapu Rammurthy
North : Road
D.H.R. Value : Rs. 5,00,000/-
Market Value : Rs. 5,07,000/-
Amine Value : 10,00,000/-

K.APPALA NAIDU Advocate,
Near Politechnic College
Ayyannapuram, Gundupala Post
Narasipatnam - 531 118
Visakhapatnam Dist.

IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT :: HYDERABAD, TELANGANA
O.S.NO.**3104** OF **2022**

Between :
M/s. Eugiu Pharma Specialisties Ltd. ... Plaintiff
AND
Mogili Seshagiri & Others ... Defendants

To,
1. Badugu Narendra Kumar S/o. B Appala Raju R/o. H.No.2-1, Ugginapalem, Kasimkota Post, Vishakapatnam A.P. - 531031. ... Defendant No.2

Whereas the plaintiff Company filed the above suit against you for recovery of damages / money. The above suit is posted to **29-08-2023** for your appearance. You are hereby summoned to appear either in person or through your pleader with your defense if any at **10:30** a.m. on the above said date before the Hon'ble Court, failing which the suit will be heard and determined exparte.

(By Order of the Hon'ble Court)

R. Chakradhar
V. Vimalanand
Advocates
6-1-295/1, IInd Floor, Padma Rao Nagar, Secunderabad - 025

IN THE HON'BLE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.39/2023

Between :
Canara Bank, SME Branch, Sankaramatham Road, Visakhapatnam, Rep. by its Branch Manager ...Plaintiff
And:
M/s. Hayagriva Enterprises, Rep. by its Proprietor Rayavarapu Govinda Raju & others ...Defendants

SUMMONS

To,
D-1: M/s. Hayagriva Enterprises, Rep. by its Proprietor: Rayavarapu Govinda Raju, S/o. R. Bangarayya, R/at D.No.49-9-20/7, Vivekananda Hospital Road, Lalitha Nagar, Visakhapatnam-16.
D-2: Rayavarapu Govinda Raju, S/o. R. Bangarayya, Hindu, aged about 40 years, Proprietor of M/s. Hayagriva Enterprises, R/at D.No.40-33-4, Dharma Nagar, Thatichetlapalem, Visakhapatnam.

Please take notice that the above named Plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **14-08-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **14-08-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

K. NARASIMHA SAI,
Advocate
Ram Nagar, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.1019/2021

Between :
CANARA BANK (erstwhile Syndicate Bank) **Visalakshi Nagar Branch,** Visakhapatnam, Rep. by its Branch Manager ...Plaintiff-Bank
And
M/s. Jeevan Enterprises, Rep. by its Proprietor: V. Nagaraju & 2 others ...Defendants

SUMMONS

To,
D-1: M/s. Jeevan Enterprises, Rep. by its Proprietor: Sri V. Nagaraju, S/o. Tata Rao, D.No.54-12-60, Near Krishna College, Bhanu Nagar, HB Colony, Visakhapatnam.
D-2: Sri V. Nagaraju, S/o. Tata Rao, Hindu, aged about 40 years, D.No.53-31-1/4, KRM Colony, Seethammadhara, Visakhapatnam-13.

Please take notice that the above named plaintiff-Bank has instituted the above suit against both of you for recovery of an amount of **Rs.6,72,432-57ps** with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **21-08-2023** for your appearance. Therefore, you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **21-08-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
K. DAKSHINA MURTHY (K.D.M),
Advocate, Visakhapatnam

మహారాజశ్రీ నర్సీపట్నం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 129 of 2022

వాది: వగ్రే తాతాజీ
ప్రతివాది: చిలుకూటి అప్పలనరసింహారావు
టు:
చిలుకూటి అప్పలనరసింహారావు,
తండ్రి చిట్టిబాబు, డో.నె. 7-82,
రామాలయంవీధి, 7వ వార్డు, పెదబొడ్డేపల్లి గ్రామం, నర్సీపట్నం మున్సిపల్ & మండలం.

దావా సమను

పై దావా తనఖా బాకీ రాబట్టే నిమిత్తం మీ మీదపై వాజ్యము వాది చేసినందు వల్ల సదరు దావాకు ప్రత్యుత్తరము చెప్పుటకు గాను **తే:29-08-2023దిన పగలు 10-30 గంటలకు** స్వతహాగా లేక వకీలు ద్వారాగా లేక ఏజెంటు మూలముగా యీ కోర్టులో హాజరయి మీ ప్రతివాదమునకు మరియు దస్తావేజులతో మీ స్టేట్‌మెంట్‌తో సహాదాఖలు చేయుటకు మీకు ఉత్తరువు చేయడమైనది. యిందులకు తప్పినయెడల మీ పరోక్షమున పై వాజ్యము తీర్మానించుటమగునని మీకు తెలియజేయడమైనది.

(కోర్టు ఉత్తర్వులు ప్రకారం)
పొక్కునూరి నాగేశ్వరరావు
న్యాయవాది,
పాత మున్సిపల్ ఆఫీసు వెనుక
నర్సీపట్నం నర్సీపట్నం-531116.
తే:3-8-23 సెల్:9290143865

మహారాజశ్రీ నర్సీపట్నం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 326 of 2021

వాది: గెదెల రాజేశ్వరి
ప్రతివాది: మునగాడ దేముడుబాబు
టు:
మునగాడ దేముడుబాబు, టీచర్
తండ్రి కృష్ణ, డో.నెం.8-117(1)
SCBC కోలనీ, ఎ.ఎల్.పురం
గొలుగొండ మండలం.

దావా సమను

పై దావా ప్రోనోటు బాకీ రాబట్టే నిమిత్తం మీ మీదపై వాజ్యము వేసినందు వల్ల సదరు దావాకు ప్రత్యుత్తరము చెప్పుటకు గాను **తే:16-08-2023దిన పగలు 10-30 గంటలకు** స్వతహాగా లేక వకీలు ద్వారాగా లేక ఏజెంటు మూలముగా ఈ కోర్టులో హాజరయి మీ ప్రతివాదమునకు మరియు దస్తావేజులతో మీ స్టేట్‌మెంట్‌తో సహాదాఖలు చేయుటకు మీకు ఉత్తరువు చేయడమైనది. యిందులకు తప్పినయెడల మీ పరోక్షమందు పై వాజ్యము తీర్మానించుటమగునని మీకు తెలియజేయడమైనది.

(కోర్టు ఉత్తర్వులు ప్రకారం)
పొక్కునూరి నాగేశ్వరరావు
న్యాయవాది,
పాత మున్సిపల్ ఆఫీసు వెనుక
నర్సీపట్నం నర్సీపట్నం-531116.
తే:3-8-23 సెల్:9290143865

ట్రిపుల్ ఆర్ కేంద్రం ప్రారంభం

ఆర్ఆర్ఆర్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

ప్రజాశక్తి -తగరపువలస : పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు గురువారం జివిఎంసి ఒకటో వార్డు గ్రంథాలయం వీధిలో రెడ్యూస్, రీయూజ్, రీసైక్లింగ్ (ఆర్ఆర్ఆర్) కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్లాస్టిక్ సీసాలు, గాజు గ్లాసులు, పనికిరాని వస్తువులు, పింగాణీ పాత్రలు ఈ కేంద్రానికి అందిస్తే వాటిని రీసైక్లింగ్ చేసి, రీయూజ్‌కు అనువుగా తయారుచేసి అందిస్తారన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, పిఏసిఎస్ అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు, జివిఎంసి కో ఆప్షన్ సభ్యులు కొప్పుల ప్రభావతి, మాజీ కౌన్సిలర్ కొప్పుల రమేష్, వైసిపి నాయకులు కొప్పుల కృష్ణ పాల్గొన్నారు

సీతమ్మధార : జివిఎంసి ఐదో జోన్ పరిధిలోని 54వ వార్డు జ్యోతినగర్‌లో రెడ్యూస్, రీయూజ్, రీసైక్లింగ్ (ఆర్ఆర్ఆర్) సెంటర్‌ను ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె. రాజు, స్థానిక కార్పొరేటర్ చల్లా రజని ఈశ్వరరావు గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, జోనల్ కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, ఎఎంహెచ్ఒ డాక్టర్ సునీల్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

ప్రజాశక్తి-ఉక్కునగరం : జివిఎంసి 87వ వార్డు నిర్వాసిత కాలనీ, కణితి కళింగవీధిలో వరద నీటి కాలువ , రజక వీధి వద్ద ప్రధాన కాలువ, గణేష్‌నగర్‌లో క్రాస్ కల్వర్ట్ నిర్మాణ పనులకు గురువారం గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి, వార్డు కార్పొరేటర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం (జగన్) శంకుస్థాపన చేశారు.

88వ వార్డు యాదవ జగ్గరాజుపేటలో రూ.19.90లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఎమ్మెల్యే నాగిరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో 88వ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు, వార్డు ఇన్‌ఛార్జి గంధ్రెడ్డి మహాలక్ష్మి నాయుడు, మండల కన్వీనర్ వాడపల్లి రామచంద్ర రాజు, సచివాలయ కన్వీనర్ నమ్మి ప్రసాద్, మాడిన అప్పలరాజు, నమ్మి శ్రీను, ఉరుకుటి అప్పారావు, మాడిన చిన్నరావు, గొలగాని సన్యాసిరావు, మాడిన క్రిష్ణ, నమ్మి నానాజీ, సర్వసిద్ధి వరప్రసాద్, బోడి వెంకటేష్, ఐతి శ్రీను, మాడిన రాజు, బంధం నూకరాజు, ఎదురు సత్తిబాబు, పాత్రిపల్లి గణేష్ అలాగే 87వ వార్డు అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, కణితి నాగేశ్వరరావు, కణితి ఈశ్వరరావు, దుగ్గపు రాజేంద్రప్రసాద్, బొడ్డ సన్యాసి, వర్రే అప్పారావు, శాంతారావు, భాగ్యలక్ష్మి, రంజిత్ పాల్గొన్నారు.

బెల్ట్‌షాప్ నిర్వాహకులకు బైండోవర్

ప్రజాశక్తి-పెందుర్తి : మండలంలోని గుర్తించిన 14మంది అనధికార బెల్ట్‌షాప్ నిర్వాహకులకు గురువారం తహశీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో హాజరైన బెల్ట్‌షాప్ నిర్వాహకులకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్ఐ శ్రీనివాసరావు ముందుగా కౌన్సెలింగ్ ఇచ్చారు. సెబ్ గుర్తించిన బెల్ట్‌షాప్ నిర్వాహకులు మళ్లీ మద్యం అమ్ముతూ పట్టుబడితే, వారిపై సెక్షన్ 109, 110 కింద కేసు నమోదు చేయకతప్పదని హెచ్చరించారు. అటువంటి వారికి ఆరునెలల జైలుశిక్షతోపాటు రూ.50వేలు వరకు జరిమానా తప్పదని హెచ్చరించారు. అనంతరం వారిని తహశీల్దార్ శ్యామ్ వద్ద హాజరుపరిచారు.

జగనన్న సురక్షతో సత్వర లబ్ధి

అపూర్వ ప్రజాదరణతో జయప్రదం: కె.కె.రాజు

మాట్లాడుతున్న కె.కె.రాజు

ప్రజాశక్తి- సీతమ్మధార : ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడం, అర్హులకు సత్వర లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా సిఎం జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన వినూత్న పథకం 'జగనన్న సురక్ష' విశేష ప్రజాదరణతో సరికొత్త రికార్డును సృష్టించి విజయవంతమైందని విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్ రాష్ట్ర చైర్మన్ కెకె రాజు అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, ప్రజల ఇంటివద్దకే వెళ్ళి, వారిని ఆప్యాయంగా పలకరించడంతోపాటు, వారి సమస్యలను తెలుసుకుని తక్షణమే పరిష్కరించాలన్న సిఎం సంకల్పం ఈ కార్యక్రమం ద్వారా శతశాతం జయప్రదమైందన్నారు.నెలరోజులపాటు మహాయజ్ఞంలా సాగిన జగనన్న సురక్ష జయప్రదంతో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. ఉత్తర నియోజకవర్గంలో అపూర్వ ప్రజాదరణతో సాగిన ఈ కార్యక్రమం ద్వారా 75,400 గృహాలను సందర్శించి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించామని, తద్వారా 92శాతం లక్ష్యాన్ని సాధించామన్నారు. కార్యక్రమంలో జివిఎంసి ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు కంటిపాము కామేశ్వరి, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు, కెవిఎన్ శశికళ, ఆళ్ళ లీలావతి శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షులు పైడి రమణ, నీలి రవి, కె.పి రత్నాకర్, డైరెక్టర్లు పైడి శ్రీను, రాయుడు శ్రీను, నూకరాజు, గంగామహేష్ పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహం

మాట్లాడుతున్న హార్టీకల్చర్ అధికారి మన్మధరావు

ప్రజాశక్తి -తగరపువలస: ఆయిల్ పామ్ తోటల పెంపకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నట్లు జిల్లా ఉద్యాన శాఖ అధికారి మన్మధరావు అన్నారు గురువారం భీమిలి మండలం, మజ్జివలసలో శారద వ్యాలీ డెవలప్‌మెంట్ సమితి, శాంతి ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యాన ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. భీమిలి డివిజన్ ఉద్యానవన శాఖాధికారి పూసర్లస్వాతి మాట్లాడుతూ, డివిజన్‌లో ఆయిల్ పామ్ తోటల పెంపకానికి రైతులు ఆసక్తిగా ఉన్నారని, అంతరపంటగా దీన్ని సాగుచేయడం ద్వారా ఏటా రెండుసార్లు ఆదాయం పొందవచ్చన్నారు. సదస్సులో మజ్జివలస,నారాయణరాజు పేట సర్పంచ్‌లు టి ఆదిలక్ష్మి, కాద సూర్యనారాయణ పాల్గొన్నారు

హాస్టళ్ల నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి -భీమునిపట్నం : నియోజకవర్గ పరిధిలోని ఎస్‌సి, బిసి హాస్టళ్ల నిర్వహణపై వార్డెన్లతో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు గురువారం క్యాంప్ కార్యాలయంలో సమీక్ష జరిపారు. విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా వార్డెన్లు శ్రద్ధ వహించాలని ఆదేశించారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను వార్డెన్లంతా అభినందించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక వీరాంజనేయ అయ్యప్ప సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక గురువారం జరిగింది. అధ్యక్షులుగా కొమ్మినేని ఎర్రినాయుడు, ప్రధానకార్యదర్శిగా మొకర నరసింగరావు, కోశాధికారిగా పిల్లి శ్రీను, ఆర్గనైజింగ్ సెక్రటరీగా డి.మహేష్, ఉపాధ్యక్షులుగా కదిరి జగన్నాధం, సహాయ కార్యదర్శిగా కె గోవిందరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు

అప్పన్న సన్నిధిలో కేంద్ర ఎన్నికల సంఘం అధికారి

ప్రజాశక్తి- సింహాచలం: సింహాద్రి అప్పన్న కేంద్ర ఎన్నికల సంఘం అండర్ సెక్రెటరీ సంజయ్ కుమార్ గురువారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ఎఇఒభ్రమరాంబ, ఆలయ పర్యవేక్షకులు సునీల్ వర్మ ఆలయ సాంప్రదాయ ప్రకారం సాదరంగా స్వాగతం పలికారు.ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఆస్థాన మండపంలో అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించగా, అధికారులు స్వామి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందించారు. దుశ్శాలువాతో సత్కరించారు.

డ్రైనేజీ నిర్మాణం పరిశీలన

ప్రజాశక్తి -పద్మనాభం: మండలంలోని పాండ్రంగి గ్రామంలో నిర్మాణంలో ఉన్న డ్రైనేజీ పనులను ఎంపిడిఒ విజయ్‌కుమార్ గురువారం పరిశీలించారు. గత నెల 4న అల్లూరి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున దృష్టికి గ్రామంలో డ్రైనేజీ దుస్థితిని తీసుకెళ్లగా, వారు స్పందించి రూ.40లక్షలను మంజూరు చేశారు. ఆ నిధులతో చేపడుతున్న పనులను ఎంపిడిఒ పరిశీలించి, తగు సూచనలు చేశారు.

అన్నదాతలకు ధన్యవాదాలు

ప్రజాశక్తి- సీతమ్మధార : వ్యయప్రయాసల కోర్చి పంటలను పండించి, దేశప్రజలకు ఆహారాన్ని అందిస్తున్న కర్షకులు దైవస్వరూపులేనని, ప్రతిరోజూ అన్నం తినేముందు వారికి ఒకసారి ధన్యవాదాలు తెలుపుదామని కర్షక దేవోభవ ప్రాజెక్టు జాతీయ అధ్యక్షులు ఆడారి కిషోర్‌కుమార్ అన్నారు.కర్షక దేవోభవ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆరవరోజు గురువారం ద్వారకానగర్‌లోని వినేక్స్ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థుల్లో అనేకమంది రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారేనని తెలుసుకుని, వారితో అన్నదాతలకు చప్పట్లు కొట్టించి కృతజ్ఞతలు తెలిపారు.

ఆహారం, దాన్ని పండించే రైతన్నల విలువను తెలుసుకుని వారిని గౌరవించాలని, ఎట్టిపరిస్థితుల్లోనూ ఆహారాన్ని వృథా చేయవద్దని సూచించారు. వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులకు ప్రభుత్వాలు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరారు. అనంతరం కర్షక దేవోభవ ప్రాజెక్ట్ లక్ష్యాలను వివరించారు. కార్యక్రమంలో కోచింగ్ కేంద్రం ప్రిన్సిపల్, ఇతర సిబ్బంది, కర్షక దేవోభవ ప్రాజెక్ట్ ప్రతినిధులు శ్రీధర్, ముకేశ్, మహేష్ పాల్గొన్నారు.

అనధికార నిర్మాణాల తొలగింపు

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి పట్టణ ప్రణాళిక అధికారి ఆదేశాల మేరకు మూడవ జోన్ పరిధిలోని 20వ వార్డు పెద్ద వాల్తేర్ లో అనధికారికంగా నిర్మించిన పైఅంతస్తు శ్లాబును తొలగించినట్లు టిపిఒ తేజ తెలిపారు జివిఎంసి అనుమతులు తీసుకున్న తర్వాత ప్లాన్ ప్రకారం భవన నిర్మాణాలను చేపట్టాలని, లేకుంటే వాటిని తొలగించడంతోపాటు చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో టిపిఎస్ అనిత, టౌన్ ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

శ్లాబును తొలగిస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది

నేరాలు ఘోరాలు

లా విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి- సీతమ్మధార : నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి, అక్కయ్యపాలెంలో నివాసం ఉంటున్న ఒక యువతి ఉరివేసుకుని ఆత్మహత్య పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాలివి.అక్కయ్యపాలెం నందినినగర్‌లో అలంక గోవిందరావు కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. అతని కుమార్తె దీపిక (18) ఎన్‌బిఎం న్యాయ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతుంది. గురువారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో గోవిందరావు కుమారుడు ఇంటికి వచ్చి తలుపులు కొట్టాడు.ఎంతకీ తీయకపోవడంతో కిటికీ తలుపులు విరగొట్టి చూడగా ఇంట్లో ఫ్యాన్‌కు దీపిక వేలాడుతూ కనిపించింది.స్థానికుల సహాయంతో మృతదేహాన్ని కిందకు దించి, మృతి చెందినట్లు నిర్ధారణ కావడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసిన సిఐ శ్రీనివాసరావు దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి కెజిహెచ్‌కు తరలించారు. మృతికి కారణాలు తెలియరాలేదు.

రోడ్డు ప్రమాదంలో టీచర్ దుర్మరణం

ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలోని ఒడ్డిమెట్ట జాతీయ రహదారిపై గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి చెందాడు. మరో యువతి తీవ్రంగా గాయపడింది. రంపచోడవరం మండలం చెరువుపాలెం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు బోడిక శ్రీనివాస్‌రెడ్డి, విశాఖలో డిపార్ట్‌మెంట్ పరీక్ష రాసేందుకు తన స్నేహితురాలు సార్ల అనితతో కలిసి బైక్ పై వస్తున్నారు. నక్కపల్లి మండలం ఒడ్డిమెట్ట వద్ద వ్యాన్ ఢీకొనడంతో శ్రీనివాస్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన అనితను 108 వాహనంలో నక్కపల్లి ఆసుపత్రికి తరలించారు.

ఉరేసుకుని యువతి బలవన్మరణం

ప్రజాశక్తి- ములగాడ: 58వ వార్డు, శ్రీహరిపురం రామ్‌నగర్ ప్రాంతానికి చెందిన ఇంద్రాదేవి (26) అనే యువతి గురువారం ఉదయం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. రాంనగర్‌లో నివాసముంటున్న మృతురాలు ఇంద్రాదేవి 60వ వార్డు ఇంద్ర కాలనీ(2) సచివాలయంలో మహిళా పోలీస్‌గా విధులు నిర్వహించేది. ఇటీవల రాజమండ్రిలో యూనియన్ బ్యాంకులో ఉద్యోగం రావడంతో సచివాలయ మహిళా పోలీస్ ఉద్యోగానికి రాజీనామా చేసి బ్యాంకు ఉద్యోగంలో చేరింది. బ్యాంకు శిక్షణ కోసమని రాజమండ్రి నుంచి విశాఖ వచ్చిన ఇంద్రాదేవి ఇంట్లోనే బలవన్మరణానికి పాల్పడింది. విషయంతెలుసుకున్న మల్కాపురం పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. పెళ్లి కావడం లేదని మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి కెజిహెచ్‌కు తరలించారు. మల్కాపురంసిఐ జిడి.బాబు ఆధ్వర్యంలో ఎస్ఐ దేవుడమ్మ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలికపై అత్యాచారం కేసులో

ఆటోడ్రైవర్‌కు 15 ఏళ్ల జైలుశిక్ష

- రూ.50వేలు జరిమానా : పోక్సో కోర్టు తీర్పు

ప్రజాశక్తి- విశాఖ లీగల్ రిపోర్టర్ : బాలికపై అత్యాచారం కేసులో ఆటోడ్రైవర్‌కు 15 ఏళ్ల జైలుశిక్ష, రూ.50వేలు జరిమానా విధిస్తూ నగరంలోని పోక్సో కేసుల విచారణ ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి జి.ఆనందిని గురువారం తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించిన పక్షంలో అదనంగా సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు . పోక్సో చట్టం కింద బాలికకు ప్రభుత్వం రూ.లక్ష పరిహారం చెల్లించాలని న్యాయమూర్తి తీర్పులో స్పష్టం చేశారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కరణం కృష్ణ అందించిన వివరాలివి.

అక్కయ్యపాలెం రాంజీ ఎస్టేట్‌కు చెందిన పదహారేళ్ల బాలిక నగరంలోని ఒక ప్రైవేటు కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ చదువుతోంది. రెగ్యులర్‌గా కాలేజీకి వెళ్లవచ్చే ఆటోడ్రైవర్ సాయి, 2016 సెప్టెంబర్ 29న బాలికను రామాటాకీస్ నుంచి కోర్టు స్టేడియం రోడ్డులో అక్కయ్యపాలెం పైపుల సందులోనికి తీసుకెళ్లి అక్కడ లైంగికదాడికి పాల్పడ్డాడు. తీవ్ర రక్తస్రావమైన బాలిక, అదేరోజు రాత్రి 10 గంటల సమయంలో జరిగిన దుశ్చర్యను తన తల్లికి వివరించడంతో వైద్యానికి సెవెన్ హిల్స్ ఆసుపత్రికి, అక్కడి నుంచి కెజిహెచ్‌కు తరలించారు. ఘటనపై నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా, దర్యాప్తు అనంతరం ఛార్జిషీట్‌ను కోర్టులో దాఖలు చేశారు. వాదనల అనంతరం నేరం రుజువు కావడంతో ఈ మేరకు న్యాయమూర్తి తీర్పుచెప్పారు.

పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలి

ధర్నా చేస్తున్న ఎన్‌సియు కార్మికులు

ప్రజాశక్తి -ములగాడ : నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాతపింఛను విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఎన్‌సిఇ యూనియన్ ఆధ్వర్యంలో డాక్‌యార్డు విజయనగర్ గేట్ వద్ద గురువారం కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ దేశావ్యాప్తంగా ఎన్‌పిఎస్ వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ఉద్యోగులు ఆందోళన చేపడుతున్నారని, ఇందులో భాగంగా ఈనెల 8న ఢిల్లీలో నిరసన ఉంటుందన్నారు. ఒపిఎస్ పునరుద్ధరించాలని, ఫ్యాక్టరీస్ చట్టం ప్రకారం హెచ్‌ఆర్ కలిపి లెక్కగట్టి కార్మికులకు బకాయి చెల్లించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. రిటైర్డు ఉద్యోగులకు భరోసానిచ్చే పాత పింఛను విధానాన్ని 2004 తర్వాత విధుల్లో చేరిన ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ డి మోహన్, సభ్యులు చింతా చిట్టిరాజు, వీరాచారి, నాగార్జున, తేజేశ్వరరావు, శ్రీనివాసరావు, భానోజీ, జగదీష్, అరుణ్ కార్మికులు పాల్గొన్నారు.

దళిత మహిళలకు విత్తన కిట్లు పంపిణీ

విత్తన కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపిపి

ప్రజాశక్తి- పెందుర్తి : మండలంలోని సౌభాగ్యపురం గ్రామంలో దళిత మహిళలకు ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా ఎస్‌టుఎస్ కిట్లను ఎంపిపి మధుపాడ నాగమణి పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఎంపిపి మధుపాడ నాగమణి మాట్లాడుతూ అధిక దిగుబడినిచ్చే 25 రకాలు పిఎమ్‌డిఎస్, కూరగాయలు, పప్పు దినుసులు, చిరు ధాన్యాల విత్తనాలను సాగుచేయడం ద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చన్నారు. ఎన్‌ఎఫ్‌ఎ వనజ, ఎన్‌ఎఫ్‌ఎం టి.పద్మ, ఐసిఆర్ పి మాధురి, సర్పంచ్ దూది విజయలక్ష్మి పాల్గొన్నారు

ఆడారి సొంత నిధులతో పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి -గోపాలపట్నం : అర్హులై ఉండి సాంకేతిక కారణాలతో సామాజిక పింఛన్లకు నోచుకోనిజివిఎంసి 91, 92 వార్డులలో 14మందికి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనందకుమార్ సొంత నిధులతో సమకూర్చిన పింఛన్లను 91 వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డ్ అధ్యక్షులు జి.అప్పలస్వామి నాయుడు అందజేశారు జగనన్న సురక్ష, గడపగడపకూ ప్రభుత్వంలో ఆయాప్రాంతాల్లో పర్యటించిన ఆనందకుమార్ దృష్టికి పింఛన్ల సమస్యను జివిఎంసి కోఆప్షన్ సభ్యుడు బెహరా ఆనందకుమార్ తీసుకురాగా, ఆయన స్పందించి, లాల్ సురేష్, గొందేసి కనకమ్మ, కటిక పార్థివ్‌కుమార్, సిహెచ్ చిన అప్పారావు, ఆరిపాక పైడమ్మ తదితరులకు ఒక్కొక్కరికీ నెలకు రూ.2,750 చొప్పున అందజేశారు. కార్యక్రమంలో దేరెడ్ల సత్యనారాయణ రెడ్డి, చుక్క పైడిరాజురెడ్డి, తంబిరెడ్డి, ఒ.అప్పలరాజు, పసుపురెడ్డి రమణ, బల్లంకి వెంకటరావు, డానియేల్, తాతారావు, కనకరాజు, కణితి అప్పలరాజు, గొడ్డు నాగరాజు, శ్రీలక్ష్మి, విజయ, భే పాల్గొన్నారు.

నేడు విద్యుత్తుకు అంతరాయం

ప్రజాశక్తి- మధురవాడ : స్థానిక నవోదయ, రేవళ్లపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని నిర్వహణ, మరమ్మతు పనుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 3 గంటలకు వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎపిఇపిడిసిఎల్ మూడవ జోన్ డిఇఇ శ్రీనివాసరావు తెలిపారు. వల్లినగర్, మధురవాడ హైస్కూల్ ఏరియా, రేవళ్ళపాలెం విలేజ్, రేవళ్ళపాలెం పోలీస్ స్టేషన్, ఉజ్వల హాస్పిటల్, భాస్కర్ నగర్, టీచర్స్ లే అవుట్, వైభవ్ నగర్, ప్రశాంతి నగర్, గాయత్రీ కాలేజ్, డి ఆర్‌కె రాజు లే అవుట్, అన్నంరాజు నగర్, రిక్షా కాలనీ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదనన్నారు.

8న మహిళా పోరుయాత్ర బహిరంగ సభ/ జయప్రదం చేయండి

ప్రజాశక్తి -గోపాలపట్నం : దేశంలోనూ, రాష్ట్రంలోనూ మహిళలపె పెచ్చురిల్లిపోతున్న హింసను అరికట్టాలన్న డిమాండ్‌తో ఈనెల 8 విజయవాడలో విజయవాడలో జరగనున్న ఐద్వా మహిళా పోరుయాత్ర బహిరంగసభను జయప్రదం చేయాలని ఐద్వా గోపాలపట్నం శాఖ అధ్యక్షురాలు వి.ప్రభావతి ఆరోపించారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో 'హింసరహిత సమాజం నిర్మిద్దాం' అనే పోస్టర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ, మహిళల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం ధోరణిలో వ్యవహరించడం దుర్మార్గమని మండిపడ్డారు. దేశానికి ఖ్యాతిని తెచ్చిపెట్టిన మహిళా రెజ్లింగ్ క్రీడాకారులపై బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్‌సింగ్, సందీప్‌సింగ్ వంటి వారు లైంగిక దాడులకు పాల్పడ్డారని ఆక్షేపించారు. ఇపుడు బిజెపి అధికారంలో ఉన్న మణిపూర్‌లో మహిళలపై మారణకాండ సాగుతున్నా వాటిని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ఐద్వా గోపాలపట్నం శాఖ

పోస్టరును ఆవిష్కరిస్తున్న ఐద్వా నేతలు

కార్యదర్శి ఎస్.విజయలక్ష్మి మాట్లాడుతూ, నిర్భయ, దిశా వంటి చట్టాలున్నా అవి ప్రచారానికే తప్ప, మహిళల రక్షణకు ఎటువంటి ఉపయోగపడడం లేదన్నారు. మహిళలపై హింస నానాటికీ పెరుగుతున్న నేపథ్యంలో ఈనెల 8న మహిళాపోరుయాత్ర బహిరంగ సభ జయప్రదం చేయడం ద్వారా ప్రభుత్వాలు, పాలకులకు మహిళాశక్తిని తెలియపరచాలని పిలుపునిచ్చారు.

అసత్య ప్రచారాలను ఖండిస్తున్నాం

అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం వైఖరిపై స్టీల్‌ప్లాంట్ కార్మిక సంఘాలు

ప్రజాశక్తి-ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ కార్మిక సంఘాలపై అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామని విశాఖఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు అన్నారు.గురువారం ఉక్కునగరం ఎఐటియుసి కార్యాలయం ముందు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ సమావేశంలో గుర్తింపు యూనియన్ అధ్యక్షులు డి ఆదినారాయణ మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ భూములలో గంగవరం పోర్టు నిర్మించిన సమయంలో ఆనాటి ఒప్పందానికి నేటికీ స్టీల్ యాజమాన్యం కట్టుబడి ఉందన్నారు గంగవరం పోర్టు యాజమాన్యం వాటిని విస్మరించి ఉత్పత్తికి అవసరమైన ముడి సరుకులపై ఆంక్షలు విధించడం వల్ల ఉత్పత్తికి తీవ్ర అంతరాయం కలుగుతోందని, ఈ పద్ధతి మంచిది కాదని హితవు పలికారు. ఐఎన్‌టియుసి అధ్యక్షులు నీరుకొండ రామచంద్రరావు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తికి అంతరాయం కలిగించే పోర్టు యాజమాన్యం వైఖరి దుర్మార్గమన్నారు. సుహృద్భావ వాతావరణంలో ఇరు యాజమాన్యాలు ఉండాలన్నారు. స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్ మాట్లాడుతూ గంగవరం పోర్టులో వివిధ దేశాల నుంచి దిగుమతి చేసుకున్న 23రోజులకు సరిపడా, రూ.వెయ్యి కోట్ల విలువైన 16వేల టన్నుల బొగ్గు, ముడిసరుకు నిల్వ ఉంటే, కేవలం రెండు రోజులకు సరిపడా కోకింగ్‌కోల్‌ను పంపడం సరికాదన్నారు. గడచిన మూడునెలల్లో రూ.50కోట్లను గంగవరం పోర్టుకు స్టీల్‌యాజమాన్యం చెల్లించిందన్నారు. పోర్టు యాజమాన్యం అనుసరిస్తున్న విధానాలను మార్చుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు కెఎస్‌ఎన్ రావు, కారు రవణ, యు రామస్వామి, గణపతి రెడ్డి, రామ్మోహన్ కుమార్, కామేష్, సి హెచ్ సన్యాసిరావు, శ్రీనివాసులు నాయుడు, మహాలక్ష్మి నాయుడు, శ్రీనివాస్, జె రామకష్ణ, వైటి దాస్ ఒప్పంద కార్మిక సంఘాల ప్రతినిధులు శ్రీనివాసరాజు, రమణ, మసేన్ రావు, అవతారం యువ కార్మికులు రాజు, బంటు రాము, కె రమణ పాల్గొన్నారు.

అదానీ గంగవరం పోర్టు తప్పుడు ప్రకటనపై సిపిఎం ఖండన

విశాఖపట్నం : ప్రజల్లో వస్తున్న తీవ్ర నిరసనను తట్టుకోలేక వైజాగ్ స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం మీద, కార్మిక సంఘాలపైన అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం ప్రతిదాడికి దిగడాన్ని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు తీవ్రంగా ఖండించారు. దిగుమతి చేస్తున్న స్టీల్‌ప్లాంట్ బొగ్గును, సున్నపురాయిని ప్లాంట్‌కి ఎలాంటి అంతరాయం లేకుండా అందిస్తున్నామని నిందారోపణలకు దిగజారిందని తెలిపారు. ఈ తప్పుడు ప్రచారాన్ని విడనాడకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అదానీ తప్పుడు ప్రకటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఖండించాలని విజ్ఞప్తి చేశారు. అదానీ పోర్టు విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తికి కలిగిస్తున్న ఆటంకాలపై తీవ్ర చర్యలు తీసుకోవాలని కోరారు.

బలవంతపు ఆంగ్ల భాషా బోధనతో అనర్థం

భాషా సదస్సులో గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్

ప్రజాశక్తి- మధురవాడ : ఆంగ్లభాషలో ప్రావీణ్యం అవసరమని, దాన్ని సరైన పద్ధతిలో బోధించకుండా బలవంతంగా రుద్దాలని చూడటం వల్ల మిస్‌ఫైర్ అవుతుందనిగీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ అన్నారు. గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఆంగ్ల భాషా విభాగం ఆధ్వర్యంలో 'అమెరికన్ లిటరేచర్ అండ్ పాపులర్ కల్చర్' అంశంపై అంతర్జాతీయ సదస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, భాషను లోతుగా అర్థం చేసుకోవాలంటే సంస్కృతిపై అవగాహన అవసరమన్నారు. అగ్ర రాజ్యాలలో భారతీయులు ఉన్నత స్థానంలో నిలవడానికి ఆంగ్ల భాషపై వారికున్న పట్టు ఒక కారణమన్నారు. ఆంగ్ల భాష, సాహిత్యాలపై భారతీయలు, అమెరికన్‌లు భాషానిపుణులు సంయుక్త అధ్యయనాలు జరపాలని సూచించారు. కృత్రిమ మేథ, ఛాట్ జిపిటి వంటివి భాషా నిపుణులకు సవాలు విసురుతున్నాయన్నారు.

ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఆంగ్ల భాషా విభాగం

భాషా సదస్సులో పాల్గొన్న గీతం అధ్యక్షుడు శ్రీభరత్

అధిపతి ప్రొఫెసర్ కె.శ్రీరమేష్ మాట్లాడుతూ భాషతో ముడిపడిన సంస్కృతిని అర్థం చేసుకోకుండా భావవ్యక్తీకరణ అసాధ్యమని,. ఆంగ్ల భాష బోధనకు ఈ రెండు అవసరమన్నారు. అమెరికాకు చెందిన బౌలింగ్‌గ్రీన్ స్టేట్ యూనివర్సిటీ పాపులర్ కల్చర్ విభాగం ప్రొఫెసర్ క్రిస్టెన్ రుడిసెల్, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆంగ్ల భాషా విభాగం విశ్రాంత ప్రొఫెసర్ ఎ.కరుణాకర్, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ డైరక్టర్ డాక్టర్ బి.నళిని, డాక్టర్ పద్మజ, డాక్టర్ సుష్మారాజ్ తదితరులు మాట్లాడారు.

సమస్యల పరిష్కారంలో మొండివైఖరి

ప్రజాశక్తి -గాజువాక : అదానీ గంగవరం పోర్టు నిర్వాసిత కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు నాయకులు కొవిరి అప్పలరాజు డిమాండ్ చేశారు. వేతనపెంపు, ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ గంగవరం పోర్టు కార్మికులు చేపడుతున్న నిరవధిక నిరసన దీక్షలు గురువారం 31వ రోజుకు చేరిన సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ, రూ.22వేలు బేసిక్, డిఎతో కలుపుకుని నిర్వాసిత కార్మికులకు కనీస వేతనం రూ.36 వేలు చెల్లింపు, తొలగించిన కార్మికులను బేషరతుగా విధుల్లోకి తీసుకోవాలన్న కార్మికుల న్యాయమైన డిమాండ్ల పట్ల యాజమాన్యం మొండివైఖరి వ్యవహరించడం దుర్మార్గమని, శాంతియుతంగా కార్మికులు చేపడుతున్నదీక్షలకు యాజమాన్యం స్పందించకుంటే ఉధృతం చేయక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలోకార్మిక నేతలు లొల్లి తాతారావు, ఎల్లాజీ పాల్గొన్నారు

వైద్యానికి ఆర్థిక సాయం

ఆర్థికసాయం అందిస్తున్న వైసిపి నేతలు

ప్రజాశక్తి- సీతమ్మధార : దక్షిణ నియోజకవర్గం పరిధిలోని అల్లిపురం, బంగారమ్మ మెట్ట కాలనీలో కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న సిహెచ్. వెంకట నాగేశ్వరరావు, సింహాలదేవుడు ఏరియాలో హృద్రోగ సమస్యతో బాధపడుతున్న ఎం.పావని, కుమ్మరవీధిలో కంటి సమస్యతో బాధపడుతున్న ఎం.వెన్సీ, వెంకటేశ్వరమెట్టలో సుగర్ వ్యాధితో ఎడమకాలు పోగొట్టుకున్న డి.విజయ, అమ్మవారివీధిలో జివిఎస్ సిండ్రోమ్ డిసీజ్‌తో బాధపడుతున్న టి.సాయికిరణ్‌ల వైద్యానికి, మందుల ఖర్చులకు నియోజకవర్గ వైసిపి నాయకుడు సీతంరాజు సుధాకర్ రూ.15వేలు ఆర్థికసాయం అందించారు. వార్డు వైసిపి నాయకుడు పచ్చిరపల్లి రాము ద్వారా బాధితుల సమస్యలను తెలుసుకున్న సుధాకర్ ఈ మేరకు ఆర్థిక సాయం చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. వార్డు వైసిపి నేతలు పివి. నరసింహరెడ్డి, పోలవరపు ప్రసాద్, కె. పైడిరాజురెడ్డి , రిటైర్డ్ ఎస్‌ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సంపూర్ణ పోషణ కిట్లు అందజేత

పద్మనాభంలో కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపిపి

ప్రజాశక్తి పద్మనాభం: మండలంలోని మద్ది అంగనవాడీ కేంద్రంలో లబ్ధిదారులైన గర్భిణులు, బాలింతలకు వైఎస్‌ఆర్ సంపూర్ణ పోషణ కిట్లు టేక్‌హోం రేషన్‌ను ఎంపిపి కె.రాంబాబు అందజేశారు. కిట్లులో ఉన్న ఎనిమిది రకాల పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు సర్పంచ్ బి సన్యాసమ్మ, సత్యనారాయణ .నాయుడు అంగన్వాడీ కార్యకర్త లక్ష్మి, బంగారమ్మ పాల్గొన్నారు,

ములగాడ: 40వ వార్డులోకార్పొరేటర్ గుండుపు నాగేశ్వరరావు, 59వ వార్డులో పి.సురేష్‌యాదవ్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు వైఎస్‌ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో వైసిపి నేతలు పాల్గొన్నారు.

ఆనందపురం: గర్భిణులు, బాలింతల ఆరోగ్యానికి వైఎస్‌ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఐసిడిఎస్ ఆధ్వర్యంలో టేక్ హోం రేషన్‌ను ప్రారంభించారు. ఎంపిడిఒ లవరాజు, జెడ్‌పిటిసి కోరాడ వెంకటరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, నాయకులు శ్రీకాంత్ రాజు, బి.మణిశంకర్ నాయుడు, బంక సత్యం, బిఆర్‌బి నాయుడు, బొట్ట రామకృష్ణ, కోన శ్రీను, లంక రాంబాబు, పిన్నింటి వెంకటరమణ, సిడిపిఒ శ్రీదేవి, సూపర్‌వైజర్ రత్నకుమారి పాల్గొన్నారు.

9న 'క్విట్ కార్పొరేట్'ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

ఆగస్టు 9న క్విట్ కార్పొరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అఖిలపక్ష రైతు సంఘాల సమన్వయ కమిటీ సమావేశం పిలుపునిచ్చింది. పిఎస్ అజయ్ కుమార్ అధ్యక్షతన కార్మిక కర్షక నిలయంలో గురువారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అజయ్‌కుమార్, ఎస్‌కెఎం జిల్లా కన్వీనర్ ఎ.బాలకృష్ణ మాట్లాడుతూ జులై 30వ తేదీన విజయవాడలో జరిగిన రైతు సదస్సు నిర్ణయాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 9వ తేదీన క్విట్ కార్పొరేట్ నినాదంతో అనకాపల్లి జిల్లా కేంద్రంలోనూ, నర్సీపట్నం ఆర్డిఓ ఆఫీస్ వద్ద నిరసన దీక్షలు చేపట్టనున్నట్లు చెప్పారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు ఉద్యమం సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీ నేటికీ అమలు జరపనందున రెండవ దశ పోరాటానికి దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చ పిలుపునిచ్చిందన్నారు. బిజెపి రైతు వ్యతిరేక విధానాల పట్ల ఆంధ్ర రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి, ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీలు తమ వైఖరులను వెల్లడించాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ విధానాల వలన కార్పొరేట్ కంపెనీలకు వ్యవసాయ రంగాన్ని అప్పగిస్తున్నారని, రైతులను తమ భూముల నుండి వెళ్లగొట్టి కూలీలుగా దిగజారిపోయే దుస్థితి దాపురించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 9న అనకాపల్లి నెహ్రూ సెంటర్లో జరిగే ఆందోళన కార్యక్రమాల్లో రైతులు కౌలుదారులు రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలని కోరారు. క్విట్ ఇండియా స్ఫూర్తితో క్విట్ కార్పొరేట్ ఉద్యమం అనకాపల్లి జిల్లాలో జయప్రదం చేసేందుకు ఎ.బాలకృష్ణ అధ్యక్షతన నలుగురు సభ్యులతో పోరాట కమిటీ ఏర్పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎం అప్పలరాజు, కర్రి అప్పారావు, అనకాపల్లి వ్యవసాయదారుల సంఘం నాయకులు విల్లూరి రాము, బీశెట్టి కృష్ణ అప్పారావు, కోరిబిల్లి శంకర్రావు, రైతు స్వరాజ్య వేదిక నాయకులు బాలు గాడి, సిఐటియు నాయకులు ఆర్ శంకరరావు పాల్గొన్నారు.

సమావేశంలో రైతు, కార్మిక సంఘాల నాయకులు

ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ మంత్రి బండారు, టిడిపి నాయకులు

అనకపల్లి-లంకెలపాలెం రోడ్డు పనులు వెంటనే చేపట్టాలి

ప్రజాశక్తి-సబ్బవరం : అనకపల్లి-లంకెలపాలెం వయా పైడివాడ అగ్రహారం మీదుగా వెళ్తున్న రోడ్డును పునరుద్ధరించాలని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన గురువారం అనకపల్లి-లంకెలపాలెం రోడ్డులో అసకపల్లి, ఎరుకునాయుడు పాలెం, పైడివాడ అగ్రహారం గ్రామాల వద్ద ర్యాలీ చేసి, రోడ్డు గుంతలను కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కోట్లాది రూపాయలు వెచ్చించి నియోజకవర్గంలోని రోడ్లను అభివృద్ధి చేశామని తెలిపారు. ప్రస్తుత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆ రోడ్లపై పడిన గుంతలను కూడా పూడ్చలేని దుస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. ఆసియన్ బ్యాంకు 4800 కోట్లు గ్రాంట్ మంజూరు చేస్తే దానికి ప్రభుత్వం 600కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంతో ఆ మొత్తం గ్రాంట్ మరుగున పడిందన్నారు. నాబార్డు నుండి వచ్చిన నిధులను వేరే పథకాలకు మళ్లించడంతో రోడ్ల అభివృద్ధి కుంటుపడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండారు అప్పల నాయుడు, మిడతాడ మహాలక్ష్మి నాయుడు, గండి రవికుమార్, బర్నికాన బాబురావు, కరణం రామునాయుడు, పిబివిఎస్ఎన్.రాజు, డి.ప్రసాదరావు, కె.రామకృష్ణరాజు, రొంగలి దేముడు, గవర సత్యనారాయణ, అక్కిరెడ్డి దుర్గి నాయుడు, గొంతిన పైడిరాజు, ఆకుల గణేష్, దాడి కన్నం నాయుడు, గొర్లి చైతన్య, సీరం అప్పలరాజు, గండి దేముడు, గవర అప్పారావు, బలిరెడ్డి ప్రసాద్, ఎం. అక్కుబాబు తదితరులు పాల్గొన్నారు.

లోకో యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి -కశింకోట : కశింకోట పంచాయతీ గోవిందరావు కాలనీలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఎపిఎ శ్రీనివాసరావు ఆధ్వర్యాన లోకో యాప్‌పై అవగాహన కల్పించారు. ప్రతి సంఘం మహిళలు ఆధార్, బ్యాంక్ అకౌంట్ వివరాలు సంఘం పొదుపు అప్పులు వివరాలను కేంద్ర ప్రభుత్వం పంపించిన లోకో యాప్‌లో అప్లోడ్ చేయడం జరుగుతుందని చెప్పారు. సీసీ సత్యనారాయణ, విఓఎ రాము, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు

వివరాలు తెలుసుకుంటున్న జలవనరుల శాఖ ఎస్ఇ

త్వరలో రైవాడ జలాశయం అభివృద్ధి పనులు

ప్రజాశక్తి- దేవరాపల్లి : రైవాడ జలాశయం పునరుద్ధరణ పనులు రూ.3,252 కోట్లతో త్వరలో చేపడతామని జల వనరుల శాఖ ఎస్ఈ కె.సూర్య కుమార్ తెలిపారు. గురువారం ఆయన రైవాడ జలాశయాన్ని సందర్శించి సిబ్బందిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైవాడ జలాశయం పునరుద్ధరణ పనులకు ప్రపంచ బ్యాంకు నిధులు 225 కోట్లతో త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ప్రత్యేక చొరవతో రైవాడ జలాశయం అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఈ నెలాఖరులోగా జల వనరుల సంఘ అనుమతి ఇచ్చే అవకాశం ఉందన్నారు. రైవాడ కుడి, ఎడమ కాలువల ఆధునికీకరణ పనులు వచ్చే ఖరీఫ్ నాటికి పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. పెద్దేరు కాలువ ఆధునికీకరణ పనులకు ప్రభుత్వం 84 కోట్లు పరిపాలన ఆమోదం ఇచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఎ.త్రినాథ్, డిఇ జి.సత్యం నాయుడు, అధికారులు హరిప్రసాద్, సిహెచ్ వేణుగోపాల్ నాయుడు, కిషోర్, రవి ప్రకాష్, భార్గవ్, శాంతి, జయరాం తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో రక్తహీనతను జయించవచ్చు

ప్రజాశక్తి- పరవాడ : పోషకాహారంతో రక్తహీనతను జయించవచ్చని డిఎంహెచ్ఓ డాక్టర్ ఎ.హేమంత్ తెలిపారు. మండలంలోని కన్నూరు సచివాలయంలో జరుగుతున్న ఫ్యామిలీ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని గురువారం ఆయన పరిశీలించారు. సంబంధిత రికార్డులను పరిశీలించారు. అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి అక్కడున్న గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఇచ్చే పోషకాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న పాఠశాలను కూడా సందర్శించారు. రక్తహీనతతో బాధపడుతున్న పిల్లల్ని గుర్తించి వారికి రెండు పూటలా ఐరన్ మాత్రలను మింగించాలని, వీరిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులని, వైద్య సిబ్బందిని ఆదేశించారు. అనంతరం పాఠశాల పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరవాడ పిహెచ్సి డాక్టర్ రంజిత్, హెచ్‌వి వెంకటలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి గౌరీ, హెల్త్ అసిస్టెంట్ రాజు పాల్గొన్నారు.

రేషన్ షాపుల్లో కందిపప్పు, పంచదార ఇవ్వాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : శ్రావణమాసం పండగ నేపథ్యంలో రేషన్ షాపుల్లో కందిపప్పు, పంచదార ఇవ్వాలని సిపిఐ అనకాపల్లి జోనల్ కార్యదర్శి వైఎన్ భద్రం డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ పప్పులు, నిత్యావసర వస్తువుల ధరలు తీవ్రంగా పెరిగిపోవడంతో పేద మధ్యతరగతి ప్రజలు ఏమీ కొనలేక ఇబ్బందులు పడుతూ ఉంటే ప్రతినెలా ఇచ్చే కందిపప్పును కూడా ఈ నెల రేషన్ షాప్‌లో ఇవ్వకపోవడం దారుణమన్నారు. వెంటనే పప్పుతో పాటు, ధరలు పెరిగిన టమాటా, అల్లం, పచ్చిమిర్చి రేషన్ షాపుల ద్వారా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో తాకాసి వెంకటేశ్వరరావు, శ్రీరామ దాసు అబ్బులు, శంకర్రావు, సూరిబాబు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్‌టిపిసి కార్మికులు

డస్ట్ అలవెన్స్ అగ్రిమెంట్ చేయాలని
ఎన్‌టిపిసి కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి - పరవాడ

పరవాడ సింహాద్రి ఎన్టిపిసిలో డస్ట్ అలవెన్స్ అగ్రిమెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఐఎన్టీయూసీ, బిఎంఎస్, సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ఎన్టిపిసి సింహాద్రి మెయిన్ గేట్ వద్ద ఆందోళన గురువారం నిర్వహించారు. అనంతరం ఎన్టిపిసి ప్రధాన ద్వారం నుండి పరిపాలన భవనం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అగ్రిమెంట్ వెంటనే చేయాలని కార్మిక సమస్యలు పరిష్కరించాలని, మెడికల్ టెస్ట్ పేరుతో వేధింపుల ఆపాలని, ఎన్టిపిసి లోగోతో కూడిన ఐడి కార్డులు ఇవ్వాలని నినాదాలు చేశారు. భారీ ఎత్తున జరిగిన ఆందోళనకు పరవాడ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అనంతరం కార్మిక నేతలు మాట్లాడుతూ కార్మికులకు డస్ట్ అలవెన్స్ అగ్రిమెంట్ చేయకపోవడం దుర్మార్గమన్నారు. రూ 2350 చెల్లిస్తామని చెప్పి నేటికీ అగ్రిమెంట్ చేయకుండా కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. మహారత్న పరిశ్రమగా ఉన్న ఎన్టిపిసి లో కార్మికుల జీవితాలు దుర్భరంగా ఉన్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టిసి జి పెంటారెడ్డి, ఎల్ కంటి రెడ్డి, కే రెడ్డి, బిఎంఎస్ నాయకులు బొట్ట రమణ, సిఐటియు ప్రధాన కార్యదర్శి గనిశెట్టి సత్యనారాయణ, పి పోతి నాయుడు, గోవిందరాజు, రామారావు పాల్గొన్నారు.

అణుకులో పాఠశాల ఏర్పాటుపై సిపిఎం హర్షం

రహదారి, మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లాలోని కోటవురట్ల మండలం గొట్టివాడ పంచాయితీ పరిధి అణుకు గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేయాలని, రోడ్డు సౌకర్యం కల్పించాలని 28రోజులుగా గిరిజనులు చేస్తున్న రిలే దీక్షలకు ప్రభుత్వం స్పందించి ఎస్ఆర్ఎస్‌టిసి స్కూల్ మంజూరు చేయడం పట్ల సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. అణుకుతో పాటు బుద్దేడపాడు, ముత్రాసు కాలనీ, పితిరిగెడ్డకు ఎస్ఆర్ఎస్‌టిసి స్కూల్స్ మంజూరు చేయడాన్ని స్వాగతించారు. అణుకులో తక్షణమే పాఠశాల ప్రారంభించడంతో పాటు, రహదారి సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. అణుకు గిరిజన పివిటిజిలకు వెంటనే అంత్యోదయ కార్డులు, ఇల్లులేని వారికి జగనన్న గృహాలు మంజూరు చేసి వారిని ఆదుకోవాలని కోరారు. గిరిజనులకు ప్రాథమిక వైద్యం అందించేందుకు, అవగాహన కల్పించేందుకు ఆశ వర్కర్‌ను నియమించాలన్నారు. అణుకు గిరిజనులు చేపడుతున్న దీక్షలపై ప్రభుత్వ యంత్రాంగం, ఎంపి, ఎమ్మెల్యేలు సానుకూలంగా స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి- సబ్బవరం

రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా పంటలు నాణ్యమైన అధిక దిగుబడులను సాధించవచ్చునని అనకాపల్లి వ్యవసాయ సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం. రామారావు అన్నారు. మండలంలోని తవ్వవానిపాలెం గ్రామంలో రైతులతో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ఆయన పాల్గొని వరి, గంటి పంటలపై సాగు పద్ధతులను, ఆచరించవలసిన విధానాలను రైతులతో చర్చించారు. చాలామంది రైతులు వరి పంటకు ముందు పచ్చిరొట్ట ఎరువులను వేసుకోవడం మంచి సంప్రదాయమని, తద్వారా భూమిని సారవంతం చేయడంతో పాటు నేలను పరిరక్షించుకోవచ్చునని తెలిపారు. అనంతరం క్షేత్రస్థాయిలో రైతులు వేసుకున్న వరి నారు మళ్ళను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి పోతల సత్యనారాయణ, ఎఈఓ ఎం బాలరాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

సాగుదారులకు పట్టాలివ్వాలని వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి : గత 40 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న తమకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని కోరుతూ స్థానిక కలెక్టరేట్లో అనకాపల్లి జిల్లా కే కోటపాడు మండలం కొరువాడ గ్రామానికి చెందిన రైతులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.గోవిందరావు మాట్లాడుతూ మండలంలోని కేజేపురం రెవెన్యూ పరిధిలో పాత సర్వేనెంబర్ 9, కొత్తది 141లోని ఐదు ఎకరాల్లో గత 40 సంవత్సరాలు నుండి కొరువాడ గ్రామానికి చెందిన 8 కుటుంబాలు మామిడి తోటలు వేసుకొని జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. జగనన్న రీ సర్వేలో కేజే పురం రెవెన్యూ పరిధిలో నిర్వహించినప్పుడు సాగుదారులకు ఎటువంటి సమాచారం ఇవ్వడం గాని, 9(2) నోటీసులు ఇవ్వలేదని, (డిఎల్ఆర్) డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్‌లో వారి పేర్లు కూడా లేవని తెలిపారు. పట్టాలు లేకపోవడంతో రైతులకు ప్రభుత్వ పథకాలు చేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సర్వే చేసి పట్టాలిప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు కక్కల అర్జున, కక్కల రావులమ్మ, లబ్దిదారులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న కొరువాడ గ్రామస్తులు

కోళ్లు అందజేస్తున్న ఎంపిపి కలగా లక్ష్మి

డ్వాక్రా మహిళలకు పెరటి కోళ్ళు పంపిణీ

ప్రజాశక్తి- కశింకోట : కశింకోట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కలగా లక్ష్మీ చేతులు మీదుగా డ్వాక్రా మహిళలకు పెరటి కోళ్ల 50 యూనిట్లు గురువారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటి వద్ద ఉండి ఆదాయం సంపాదించి వచ్చని తెలిపారు. కోళ్ల పెంపకంపై ఆసక్తి ఉన్న వారు గ్రామాలలోని వెలుగు విఓఏలు, సీసీలను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పెంటకోట జోతి, ఎంపిడిఓ రవికుమార్, ఉగ్గినపాలెం సర్పంచ్ కలగా గున్ననాయుడు, పెంటకోట శ్రీనివాసరావు మహిళ సమాఖ్య అధ్యక్షులు కె అరుణ, ఎపిఎం ఎస్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అభిమాని కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి- అనకాపల్లి : తిమ్మరాజుపేట గ్రామానికి చెందిన విక్టరీ వెంకటేష్ అభిమాని మళ్ల శివనాయుడు కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ టీమ్ ఆర్థిక సాయం అందించింది. శివనాయుడు ఆర్థికపరమైన ఇబ్బందుల వలన గల్ఫ్ దేశానికి పనికి వెళ్ళాడు. ఆయన పెద్దకొడుక్కి ఇటీవల విపరీతమైన కడుపు నొప్పి రావడంతో అనకాపల్లిలో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో జాయిన్ కాగా రెండు సర్జరీలు అవసరం అవుతాయని వైద్యులు తెలిపారు. ఖరీదైన వైద్యం చేసుకునే స్తోమత లేకపోవడంతో వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ టీమ్‌ని సంప్రదించారు. వెంటనే సంస్థ వ్యవస్థాపకుడు పి.చందు ఆధ్వర్యం టీం సభ్యులు 40 వేల రూపాయలు సేకరించి ఆ మొత్తాన్ని శివనాయుడు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు పి.చందు, పలివేల రాంబాబు, గొంతెన వెంకట్, రాయి వెంకటరమణ, సోమేశ్, మడగల నరసింగరావు పాల్గొన్నారు.

ఎస్‌సి రైతులకు విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి -కశింకోట : మండలంలోని తాళ్ళపాలెం రైతు భరోసా కేంద్రం వద్ద గురువారం ప్రధానమంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ యోజన పథకంలో భాగంగా సేంద్రీయ పద్ధతులలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న షెడ్యూల్డ్ కులాల రైతులకు విత్తనాలను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లగిశెట్టి భవానీ గణేష్, ఎస్ సి కార్పొరేషన్ సిబ్బంది శంకర్ రావు, భవాని, భాస్కర్ పాల్గొన్నారు.

'వైసిపి అగౌరవ పరచడం వల్లే జనసేనలో చేరా'

ప్రజాశక్తి-సబ్బవరం

వైసిపి తనకు ఎటువంటి గౌరవం ఇవ్వకపోవడం వల్లే ఆ పార్టీని వీడి జనసేన పార్టీలో చేరుతున్నట్లు బోదువలస ఎంపిటిసి ఉగ్గిన లక్ష్మి రాము స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం తన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి స్థాపించిన నాటి నుండి తన భర్త రాము కష్టపడి పనిచేసే పార్టీ బలోపేతానికి తోడ్పాటును అందించారని తెలిపారు. ఆ పార్టీ నుండి ఎంపీటీసీగా పోటీ చేసి తాను గెలుపొందడమే కాక జడ్పిటిసి అభ్యర్థి గెలుపునకు తాను ఎంతో కష్టపడి పని చేశానని చెప్పారు. అయినా తనకు ఎటువంటి గౌరవం లేకపోవడంతో తాను తన అనుచరులతో జనసేన పార్టీలోకి చేరుతున్నట్లు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే అదీప్ రాజ్ గెలిచిన నాటి నుండి ఏ ఒక్క క్షణాన కూడా తనకు గౌరవం ఇవ్వకపోగా తూలనాడినట్లు మాట్లాడడం తన మనసుకు ఎంతో బాధ కలిగించిందన్నారు. ఈ క్షణం ఎన్నికలు పెట్టిన తాను ఎంపీటీసీగా పోటీ చేసి గెలిచే సత్తా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో పంచాడ నరసింహామూర్తి, విరోధి రమణ, విరోతి రమేష్, ఉగ్గిన పాండురంగపాపానవాసు, సురేష్, మహేష్, ఈశ్వరరావు, సాయికృష్ణ, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో పాల్గొన్న ఎంపిటిసి లక్ష్మి తదితరులు

జగనన్న సురక్ష విజయవంతం

- 96 శాతం సమస్యల పరిష్కారం
- రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్

మాట్లాడుతున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్

ప్రజాశక్తి-అనకాపల్లి

రాష్ట్ర వ్యాప్తంగా జూలై 1 నుండి 31వ తేదీ వరకు నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం జిల్లాలో విజయవంతమైందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. అనకాపల్లి వైసిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గంలో 73 సచివాలయాల పరిధిలో 72,317 కుటుంబాలను సర్వే చేసి 47 వేల అభ్యర్ధనలను స్వీకరించి, 45,700 పరిష్కరించామని, దాదాపు 96 శాతం మందికి కోరుకున్న ధ్రువపత్రాలు అందజేశామని తెలిపారు. అనకాపల్లి జిల్లాలో 522 జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించామని, 3 లక్షల 50 వేల సమస్యలను పరిష్కరించారని చెప్పారు.

అనకాపల్లి ముఖద్వారం సుంకరమెట్ట నుంచి పట్టణంలోకి వచ్చే రహదారిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నామని చెప్పారు. అనకాపల్లి - అచ్చుతాపురం రోడ్డును 400 కోట్ల రూపాయలతో విస్తరించనున్నామన్నారు. కసింకోట- బంగారంమెట్ట రోడ్డును రూ.32 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని, బుచ్చయ్యపేట- నర్సీపట్నం రోడ్డును రూ.110 కోట్లతో అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. కోడూరు ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి పనులు ప్రారంభమైనట్లు చెప్పారు. అనకాపల్లి పట్టణంలో రూ.2 కోట్లతో టిటిడి కళ్యాణ మండపాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ గొర్లి సూరిబాబు, కసింకోట జెడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దిలీప్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, మలసాల కిషోర్, పెద్దిశెట్టి గోవింద, పలక రవి తదితరులు పాల్గొన్నారు.

67,576 మందికి సర్టిఫికెట్లు జారీ

చోడవరం : జగనన్న సురక్ష కార్యక్రమానికి చోడవరం నియోజకవర్గంలో 69,786 మంది దరఖాస్తు చేసుకుంటే 67,576 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లు జారీ చేసినట్లు స్థానిక శాసనసభ్యులు ధర్మశ్రీ తెలిపారు. వీటిలో 35 వేల సర్టిఫికెట్లు తూర్పు కాపులు బీసీడీకి సంబంధించినవేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యరావు, మాజీ జెడ్పిటిసి బొడ్డేటి సూర్యనారాయణ, రైల్వే బోర్డు మెంబర్ బోర్డ్ శ్రీరామ్‌మూర్తి, టెలికం మెంబర్ వేచలపు ప్రకాష్, వైసిపి నాయకులు ఓరుగంటి నెహ్రు బాబు, సన్యాసిరావు, వెంకటేష్, పిఎసిఎస్ అధ్యక్షులు సూర్యనారాయణ పాల్గొన్నారు.

అద్భుతమైన పథకం జగనన్న సురక్ష

యలమంచిలి : ఎన్నో ఏళ్లుగా కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగి సంపాదించుకోలేని ధ్రువపత్రాలు ఒక్క రోజులోనే తమ దగ్గరలోని సచివాలయంలో పొందే విధంగా రూపొందించిన పథకం 'జగనన్న సురక్ష' అని యలమంచిలి ఎమ్మెల్యే యువి.రమణమూర్తిరాజు అన్నారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో సుమారు 70,900 మంది లబ్ధిపొందినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, ఎంపిపి బోదెపు గోవిందరావు, మాజీ ఎంపిపి బొద్దపు ఎర్రయ్యదొర, వైసిపి నాయకుడు కర్రి శివ, వైస్ చైర్మన్ ఆరెపు గుప్తా, పిఎసిఎస్ అధ్యక్షులు మళ్ల కొండబాబు పాల్గొన్నారు.

లింక్ రోడ్లకు ప్రతిపాదనలు పంపండి

ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

సమావేశంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి బూడి తదితరులు

ప్రజాశక్తి-కె.కోటపాడు

మారుమూల గ్రామాలను కలుపుతూ ఇంకా ఏమైనా లింక్ రోడ్లు మిగిలి ఉన్నట్లయితే వెంటనే ప్రతిపాదనలు తయారు చేసి పంపించాలని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఆదేశించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గడపగడపకు కార్యక్రమంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గతంలో గడపగడప కార్యక్రమంలో ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేరాయి, పనులు ఏ దశలో ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేర్చాలని నిధుల కొరత లేదని తెలిపారు. వాటర్ ట్యాంకుల నిర్మాణం, ఇంటింటికి కుళాయిలు ఎంత మేర పనులు జరిగాయో అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సంవత్సరంలో పనులు చకచకా జరగాలని అధికారులను ఆదేశించారు. వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి 50 పడకలకు అప్‌గ్రేడ్ అయిన సందర్భంగా ఆసుపత్రి భవనంపై నిర్మిస్తున్న వార్డు గదులను ఆపరేషన్ థియేటర్ పనులను పరిశీలించారు. పనుల నాణ్యతలో ఏమాత్రం అలక్ష్యం వహించిన సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, జెడ్పిటిసి సభ్యురాలు ఈర్లె అనురాధ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజలను మోసగిస్తున్న చట్టసభలు

ప్రజాశక్తి-అనకాపల్లి

మోడీ దత్త పుత్రుడు జగన్ రెడ్డిపై వాత్సల్యంతో లక్ష 77 వేల కోట్లు మాత్రమే వైసిపి ప్రభుత్వం అప్పు చేసిందని పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చెప్పడం చూస్తే ప్రజలను చట్టసభలు ఏ విధంగా మోసం చేస్తున్నాయో స్పష్టంగా కనబడుతుందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కు విభజన చట్టం ద్వారా వచ్చిన అప్పులు 1,04,409 కోట్లు కాగా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2014 నుండి 2019 వరకు చేసిన అప్పు 2,10,086 శాసనసభలో జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. 1956 నుండి 2019 వరకు అంటే 63 సంవత్సరాలకు ఆంధ్రప్రదేశ్ చేసిన అప్పు 3,14,495 కోట్లు ఉందని కేంద్రం కాగ్ రిపోర్టులో ప్రకటన చేశారన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి 2019 నుంచి 22 వరకు మూడు సంవత్సరాల్లో 5,57,269 కోట్లు చేశారని మొత్తం ఏపీ అప్పు 8,71,414 కోట్లు చేసినా ప్రతి నెల వడ్డీలు చెల్లిస్తున్నారని తెలిపారు. 2022-23 సంవత్సరంలో 93,805 కోట్ల అప్పులుతో కలిపి ఇప్పటివరకు మొత్తం అప్పు 9,64,405 అప్పులు చేసినట్లుగా ప్రభుత్వం వద్ద వాస్తవాలు ఉన్నప్పటికీ కొన్నింటిని మాత్రమే ప్రభుత్వం ప్రకటించి తక్కిన విషయాలు అటు కేంద్రానికి గాని ఇటు కాగ్‌కు విషయాలు చెప్పకుండా దాటవేసే పరిస్థితుల్లో జగన్ రెడ్డి ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు.

స్వీట్లు పంపిణీ చేస్తున్న నాగజగదీష్ తదితరులు

హైకోర్టు స్టేపై హర్షం

ప్రజాశక్తి- అనకాపల్లి : అమరావతి ఆర్ జోన్ 5పై హైకోర్టు స్టే ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం టిడిపి నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్ మాట్లాడుతూ హైకోర్టు స్టే జగన్ రెడ్డికి చెంపపెట్టు వంటిదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కోసం 29 వేల మంది రైతులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసి రైతులు తమ భూములు 34 వేల ఎకరాలు ఎటువంటి పరిహారం తీసుకోకుండా ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో ఇచ్చారని, వారిని వైసీపీ ప్రభుత్వం నట్టేట ముంచి వారి జీవితాలతో చెలగాటం ఆడుతుందని మండిపడ్డారు. అమరావతి ఆర్ జోన్ 5 వైసిపి ప్రభుత్వం అమరావతి బయట ఉన్న వాళ్ళకు పట్టాలు ఇచ్చి గృహ నిర్మాణాలు ఆగ మేఘాల మీద శంకుస్థాపన చేసిన విషయంపై హైకోర్టును ఆశ్రయించి వారికి జరిగిన అన్యాయంపై పోరాటం చేస్తే హైకోర్టు తీర్పు ప్రభుత్వం నిర్ణయంపై స్టే విధించడం హర్షణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆళ్ల రామచంద్రరావు, దాడి జగన్, కుప్పిలి జగన్మోహన్, వేదుల సూర్యప్రభ, మల్ల గణేష్, బర్నికాన శ్రీనివాసరావు, కోన శ్రీనివాసరావు, పొలిమేర నాయుడు, షేక్ రియాజ్ పాల్గొన్నారు.

పాఠశాలల సందర్శన

ప్రజాశక్తి -చోడవరం : రాష్ట్ర ఆహార కమిటీ సభ్యులు కాంతారావు గురువారం చోడవరం బాలికోన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. జగనన్న గోరుముద్దలో బాగంగా అమలు జరుగుతున్న మధ్యాహ్న భోజనాన్నిమ పరిశీలించారు. విద్యార్థినులతో కలిసి రుచి చూసి, మెనూ గూర్చి అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. కోడిగుడ్ల, చిక్కీల నాణ్యతను, బరువును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు అచ్యుతరావు, శ్రీనివాసరావు, ఎంఇఒ జయలక్ష్మి, సిఆర్‌పి కెవిఎమ్.నాయుడు, రవి శంకర్ పాల్గొన్నారు.

సమగ్రంగా ఓటర్ల సర్వే

ప్రజాశక్తి -దేవరాపల్లి : ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రతి ఇంటికి వెళ్లి సమగ్రంగా ఓటర్ల సర్వే నిర్వహించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనిత అన్నారు. గురువారం దేవరాపల్లిలోని 134 పోలింగ్ బూత్ పరిధిలో ఓటరు జాబితాను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. తనే స్వయంగా ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించారు. 134 సర్వే అసంపూర్తిగా ఉండడంతో బిఎల్ఓ అప్పారావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వే చేసే విధానం సమగ్రంగా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే చర్యలు తీసుకోక తప్పదని బిఎల్ఓను హెచ్చరించారు. ఆమె వెంట తహసీల్దార్ ఎం.లక్ష్మి, విఆర్‌వోలు ఉన్నారు.

పామాయిల్ పంటలతో రైతులకు లాభం

ప్రజాశక్తి - దేవరాపల్లి : పామాయిల్ పంటతో రైతులకు లాభం చేకూరుతుందని ఎంపిపి కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు అన్నారు. ఆయిల్ పామ్ తోట్ల విస్తరణ మహోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పామాయిల్ పెంపకానికి ఎక్కువ మొత్తంలో సబ్సిడీ కేటాయిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టికల్చర్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

విరిగిన విద్యుత్ స్తంభం

ప్రజాశక్తి-కశింకోట : మండలం లోని తాళ్ళపాలెం- నర్సీపట్నం రోడ్డులో గంగాదేవి ఆలయం వద్ద గురువారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొని విద్యుత్ స్తంభం విరిగిపోయింది. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ వాహనం స్తంభాన్ని ఢీకొని ముక్కలైంది. అయితే పక్కన పొలాల్లో పడకపోవడం వల్ల ఎటువంటి నష్టం జరగలేదు.

విరిగిన విద్యుత్ స్థంభం ఇదే...

బిఎన్ రోడ్ పనులను వేగవంతం చేయాలి

ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

ప్రజాశక్తి-రావికమతం:చోడవరం మండలం గంధవరం నుంచి రోలుగుంట వరకు బి.ఎన్ రోడ్ పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ తెలిపారు. మండల కేంద్రంలో డ్రెయినేజీ, సీసీ రోడ్ల పనులకు గురువారం ఆయన భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ, గతంలో ఎన్‌డిబి ద్వారా గంధవరం నుంచి రోలుగుంట వరకు రూ.120 కోట్లను మంజూరు చేయించడం జరిగిందన్నారు రావికమతం, వడ్డాది, నర్సీపట్నం, కొత్తకోట, మేడివాడ, బంగారు మెట్ట, గోవాడ, దొండపూడి, వెంకన్నపాలెం, చోడవరం, గాంధీ గ్రామం, ఎన్ డి పి నుంచి తప్పించడం జరిగిందన్నారు. చోడవరం, నరసయ్య పేట, విజయరామరాజుపేట గాంధీ గ్రామాలను ఎన్‌డిపి లిమిట్స్‌లో చేర్చగా వడ్డాది, వెంకన్నపాలెం, రావికమతం, రోలుగుంట, మేడివాడ గ్రామాల లిమిట్స్ ఎన్‌డిపిలో లేక పోవడంతో జీవో 123 ,184 ప్రకారం ఆయా గ్రామాలకు కూడా మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. బంగారు మెట్ట, రావికమతం కిలోమీటర్లర డ్రెయిన్, రోడ్డు నిర్మాణంకు ఆర్ అండ్‌బి ప్రత్యేక నిధుల నుంచి రెండు కోట్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైలరాజు, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మి నాయుడు, మండల కన్వీనర్ జగ్గారావు, తహసీల్దార్ ఉమామహేశ్వరరావు, ఏఈఈ, వర్క్ ఇన్స్పెక్టర్, ఎంపీటీసీలు, సర్పంచులు పలువురు పాల్గొన్నారు.

వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు

రోలుగుంట:ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్నారని చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. గురువారం రోలుగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.50లక్షలతో చేపటేట అదనపు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్య, వైద్యానికి, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి పరుస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ధర్మశ్రీ

కరాటేలో శ్రీ చైతన్య టెక్నో విద్యార్థి సత్తా

ప్రజాశక్తి- పాయకరావుపేట:పట్టణంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న వై. ఎస్. ఎస్. వి. వి. కిషోర్ హైదరాబాద్‌లో గత నెల 29న జరిగిన ఓపెన్ కరాటే చాంపియన్ షిప్‌లో సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించి సత్తాచాటాడు. ఈ మేరకు గురువారం స్థానిక ప్రిన్సిపాల్ మాణిక్యాలరావు కిషోర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా పి.మాణిక్యాలరావు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు ఆటలలో కూడా నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకోవాలన్నారు. ఎజియం సురేష్, ఆర్‌ఐ గోపినాథ్, అకడమిక్ కో ఆర్డినేటర్ వెంకటరమణ, ఎఓ విజయ్, డీన్ విజయ్, సి బ్యాచ్ డీన్ లోకేష్ విద్యార్థిని అభినందించారు.

మెడల్స్ ఇస్తున్న ప్రిన్సిపల్

వార్డు అభివృద్ధికి నిధులు మంజూరు

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: మున్సిపాలిటీ 25 వార్డులో అభివృద్ధి పనులకు సుమారు రూ.18 లక్షలు ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ మంజూరు చేశారని వార్డు ఇంచార్జ్, బాల వినాయక దేవస్థానం ఛైర్మన్ దేవత అరుణ తెలిపారు. వార్డు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. తన విజ్ఞప్తి మేరకు మొదటి దశలో సరస్వతి ప్రెస్ ప్రాంతంలో రోడ్డుకు రూ.9 లక్షలు మంజూరు చేశారని, మరో పది రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. తోట వారి వీధి, కోమటి వీధిలలో ఎలక్ట్రికల్ పోల్స్‌కు లక్ష రూపాయలు మంజూరు చేశారని, . తోట వీధిలో డ్రైన్, రోడ్డుకు రూ.5 లక్షలు మంజూరు చేశారని పేర్కొన్నారు. బాల వినాయక గుడి వెనుక నుంచి, తునికి వెళ్లే రోడ్డుకు కనెక్షన్ రోడ్డుకు రెండు లక్షలు, వాసవి కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న కల్వర్టు అభివృద్ధికి లక్ష రూపాయలు మంజూరు చేశారని తెలిపారు.

మాట్లాడుతున్న అరుణ

పనులు పరిశీలిస్తున్న అధికారులు

వేగంగా కల్యాణ మండపం పనులు

ప్రజాశక్తి-మాడుగుల:మండల కేంద్రంలోని మోద మాంబ కాలనీలో రూ.20 లక్షలతో నిర్మాణం అవుతున్న కళ్యాణ మండపం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గురువారం స్లాబ్ నిర్మాణం జరగగా పంచాయతీరాజ్ డిఇ రమణ, ఇతర అధికారులు, వార్డు సభ్యులు వరహాలు పనులు పరిశీలించారు. కాలనీ ప్రజల కోరిక మేరకు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కృషి ఫలితంగా నిధులు మంజూరు కాగా నిర్మాణం పనులు జరుగుతున్నాయి.

టిడిపి అధికారంలోకి వస్తే మరిన్ని పథకాలు

పొలిట్ బ్యూరో సభ్యులు అనిత

పర్యటిస్తున్న అనిత

ప్రజాశక్తి-యస్‌రాయవరం: టిడిపి అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయని ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత అన్నారు. గురువారం తీరప్రాంత గ్రామాలైన రేవుపోలవరం, కొత్తరేవుపోలవరం గ్రామాలలో మహాశక్తి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రెండు గ్రామాలలో పాదయాత్ర చేసి తెదేపా మానిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందచేశారు. అనంతరం మహిళలతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెన్షన్లు మూడు వేలు చేస్తానని చెప్పి ఇప్పటికీ చేయలేదన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే కుటుంబంలో ఎంతమంది చదువుకుంటే అంతమందికి అమ్మఒడితో పాటు 18 నుండి 58 సంవత్సరాలు కలిగిన ఆడ బిడ్డకు పదిహేను వందలు ప్రతినెలా అకౌంట్లలో జమ చేస్తారన్నారు. ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కోడ లోవరాజు, మండలశాఖ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, కోన అప్పలరాజు,ఎన్ వెంకటరాజు, రమణికుమారి, ఆకేటిశాంతి గంపల అప్పన్న, ఎరిపల్లి రమనబాబు, కొవిరి బంగారి,రుద్రయ్య, జగ్గారావు, గోవిందు, రాము తదితరులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట: మహా శక్తి మహిళల జీవితాల్లో వెలుగు నింపుతుందని అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు అన్నారు. మండలంలోని కొండపాలెం, గున్నెం పూడి గ్రామాల్లో బుధవారం రాత్రి మహా శక్తి కార్యక్రమం ఉద్దేశ్యాన్ని మహిళలకు వివరించారు. వైకాపా ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదన్నారు. మహిళలకు భరోసా ఆర్థిక స్వాలంబన చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కోట నీలవేణి, చోడవరం నియోజకవర్గం ఇన్చార్జ్ బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు, చోడవరం నియోజకవర్గం మహిళా ప్రధాన కార్యదర్శి ముచ్చకర్ల భవాని, గోకివాడ కోటేశ్వరరావు, డి. అప్పలనాయుడు, శ్రీరామమూర్తి, సాయం శేషు, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో హింసాకాండ దారుణం

ప్రజాశక్తి పాయకరావుపేట:మణిపూర్‌లో హింసా కాండ, దేశంలో జరుగుతున్న దాడులకు నిరసనగా 15న జరిగే స్వాతంత్ర దినోత్సవం కార్యక్రమాలకు దూరంగా ఉంటామని దళిత బహుజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్డమూరి కృష్ణ స్వరూప్ తెలిపారు. స్థానిక పరివర్తన కార్యాలయం లో దళిత బహుజన పార్టీ వ్యవస్థాపకులు ఆయన గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, మణిపూర్‌లో మహిళలను వివస్త్రలను చేయడం వెనుక బీజేపీ సర్కార్ ఆదేశాలు ఉన్నాయన్నారు. ఆర్.ఎస్.ఎస్, బీజేపీ మద్దతుదార్లతో ఆ రాష్ట్ర పోలీస్ యంత్రాంగం కుమ్మక్కై వందలాది క్రిస్టియన్ గ్రామాలపైన దాడులు చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో పార్టీ అనకాపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు దువ్వాడ దావీదు, మాల మహానాడు జిల్లా శాఖ అధ్యక్షులు గారా విజయబాబు, నాయకులు జెక్కల సూరిబాబు, చిరుకూరి అర్జున్‌రావు, మార్తి సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కృష్ణస్వరూప్

ఎన్నికైన నూతన సభ్యులు

పిఆర్‌టియు కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-చీడికాడ:మండల పిఆర్టియు కార్యవర్గం గురువారం ఏర్పాటైంది. పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది నాయుడు ఆధ్వర్యంలో ఎన్నికైంది. మండల పిఆర్టియు అధ్యక్షుడిగా దొడ్డి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా దూది శ్రీనివాసరావు, కోశాధికారిగా సిహెచ్ నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మహిళా ఉపాధ్యక్షు రాలు బివిపి మహేశ్వరి, జిల్లా కౌన్సిలర్ గంగరాజు, మాజీ పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి ప్రసాద్ హరి మాస్టర్ పాల్గొన్నారు.

రోలుగుంట: పిఆర్‌టియు రోలుగుంట మండల కమిటీ ఎన్నికైంది. గౌరవ అధ్యక్షులుగా జె.సాంబశివ రావు, ప్రెసిడెంట్‌గా బి.సూర్యనారాయణ, జనరల్ సెక్రటరీగా బి.చంద్రశేఖర్, స్టేట్ కౌన్సిలర్ జి.సతీష్, డిస్ట్రిక్ వైస్ ప్రెసిడెంట్‌గా బివి.రమణ, డిస్ట్రిక్ సెక్రటరీగా కె.నాయుడుబాబు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఉపాధ్యాయునికి సన్మానం

ప్రజాశక్తి -చీడికాడ:సేవా దృక్పథంతో పని చేస్తేనే ఆ స్థానానికి గుర్తింపు లభిస్తుందని సర్పంచ్ బండారు వెంకటలక్ష్మి అన్నారు. మండలంలోని ఎల్బీ పట్నం ఎంపిపి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వర్తిస్తూ బదిలీపై వెళ్లిన ప్రసాద్ మాస్టారిని గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ, ప్రసాద్ మాస్టారు ఈ పాఠశాలకు ఎనలేని సేవలు అందించి విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలు పొందారన్నారు. మండల పిఆర్టియు అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ, మండలంలో నాడు నేడు పనులలో ముందుగా పనులు చేయించి అన్ని పాఠశాలలకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండారు దేమున్నాయుడు, బండారు శేషగిరిరావు, పోతుల శ్రీరామ్ మూర్తి ప్రధాన ఉపాధ్యాయుడు రమేష్, కోడూరు పరదేశి మాస్టర్ స్కూల్ కమిటీ ఛైర్మన్ సత్తిబాబు పి ఆర్ టి యు ఎస్ టి యు నాయకులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు

నాదెండ్లను కలిసిన కృష్ణ

ప్రజాశక్తి-మాడుగుల: జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను మాడుగుల జనసేన యువనేత రాయపూర్ రెడ్డి కృష్ణ గురువారం కలిశారు. తన సొంత నిధులతో అంబులెన్స్‌లు ఏర్పాటు, యువకులకు క్రీడా పరికరాలు పంపిణీ, రహదారుల బాగు కోసం ఇటీవల చేపట్టిన నిరసన కార్యక్రమం తదితర విషయాలు వివరించారు రానున్న కాలంలో జనసేన పార్టీ పటిష్టతకు చేపట్టబోయే కార్యక్రమాలు పార్టీ సభ్యత్వ కిట్లు పంపిణీ తదితర అంశాలను చర్చించారు.

ఈ శ్రమ్ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి-కొత్త కోట:కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ శ్రమ్ కార్డులకు అసంఘటిత రంగ కార్మికులు నమోదు చేసుకోవాలని చోడవరం డివిజన్ కార్మిక శాఖ అధికారి పి.సూర్యనారాయణ తెలిపారు. గురువారం కొత్తకోటలో పలు దుకాణాలను తనిఖీచేసి లేబర్ లైసెన్స్, బాల కార్మికులు వున్నదీ లేనిది పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, 18 నుంచి 58 మధ్య వయస్సు కలిగిన అసంఘటితరంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం ఈ శ్రమ్ పోర్టర్ ప్రవేశపెట్టిందని తెలిపారు. సచివాలయం లో కూడా సభ్యత్వం నమోదు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. ఈ కార్డ్ పొందినవారు ప్రమాదవ శాత్తు మృతి చెందితే 2లక్షలు భీమా వస్తుందన్నారు. 60 సంవత్సరాలు పై బడిన వారికి ప్రతి నెల 3వేలు చొప్పున అందిస్తోందని వివరించారు...16 మండలాల్లో వివిధ షాపుల్లో బాల కార్మికులతో పని చేయిస్తున్న ఏడుగురు యజమానుల పై కేసులు నమోదు చేశామని తెలిపారు. కొత్తకోటలోని వెంకటసాయి జ్యువలరీలో పనిచేస్తున్న కార్మికునికి ఈ శ్రమ్ కార్డు ను అందజేశారు.

కార్డులను ఇస్తున్న డివిజన్ కార్మిక శాఖ అధికారి

టమోటా కోసం క్యూ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖపట్నం) : నగరంలోని రైతు బజార్లలో ప్రభుత్వం కిలో రూ.50కి విక్రయిస్తున్న టమోటా కోసం ప్రజలు గురువారం పెద్ద ఎత్తున ఎగబడ్డారు. బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.150 నుంచి రూ.160కి అమ్ముతున్నారు. అన్ని దుకాణాలలో అందుబాటులో లేవు. రోడ్లపై అమ్మకాలు చేస్తున్నవారు ఇతర కూరగాయాలు తమ్మ వద్ద కొనుగోలు చేస్తేనే టమోటా ఇస్తామని షరతు పెడుతున్నారు.

నగరంలోని రైతు బజార్లు అన్నింటిలో సబ్సిడీ టమోటా అమ్మకాలు ప్రతిరోజూ జరగటం లేదు. వారంలో, రెండు మూడు రోజులు మాత్రమే విక్రయిస్తున్నారు. గురువారం నగరంలోని అతిపెద్ద ఎంవిపి కాలనీ, సీతమ్మధార రైతు బజార్లలో టమాటా సబ్సిడీ అమ్మకాలు జరగలేదు. మిగిలిన 11 రైతు బజార్లలో రాయితీపై టమోటా అమ్మకాలు జరిగాయి. దీంతో ఆయా రైతు బజార్లలో సబ్సిడీ టమోటా కొనుగోలు కోసం వందల సంఖ్యలో ప్రజలు, ముఖ్యంగా మహిళలు తరలి వచ్చారు. గురువారం 50 టన్నుల మేర టమోటా రావడంతో 11 రైతు బజార్లకు మార్కెటింగ్ శాఖ అధికారులు సర్దుబాటు చేశారు. సబ్సిడీ టమోటా కోసం కంచరపాలెం రైతు బజార్‌తో సహా కొన్ని చోట్ల క్యూలైన్లలో ఉన్న వారి మధ్య గొడవలు జరిగాయి. విషయం తెలిసి పోలీసులు రంగ ప్రవేశం చేశారు. అందర్నీ క్యూలైన్లలో దగ్గర ఉండి పంపారు.

కంచరపాలెం రైతు బజార్ వద్ద బారులు తీరిన ప్రజలు

'విద్యుత్' అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖపట్నం) : విద్యుత్ శాఖలో అవుట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జెఎసి జిల్లా కార్యదర్శి కె.కోటేశ్వరరావు, కన్వీనర్ కెటి భాస్కరరావు, చైర్మన్ ఎస్.చిరంజీవులు డిమాండ్ చేశారు. జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండవ రోజు గురువారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగుల వలే తమకు కూడా ఇపిఎఫ్, జిపిఎఫ్ అమలు చేయాలని, జెఎల్ఎం గ్రేడ్-2 లను రెగ్యులర్ చేయాలని, వెంటనే కారుణ్య నియామకాలు చేపట్టాలని, డిఎ బకాయిలు చెల్లించాలని, ఏకసభ్య కమిషన్ నివేదికను రద్దు చేయాలని, పిఆర్ సి-2022ను వెంటనే అమలు చేయాలని, ఎస్‌పిలు, పిపిలు లేకుండా అందరికీ మాస్టర్ స్కేల్ ఇవ్వాలని, పరిమితి లేని పూర్తి వైద్య సౌకర్యం అమలు చేయాలని, అన్ని ప్రాథమిక క్యాడర్‌లలో నియామకాలు చేపట్టాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో డిస్కం యూనిట్ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్వర రెడ్డి, మహిళా కార్యదర్శి పి.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో

15 నుండి డిజిటల్ చెల్లింపులు

ప్రజాశక్తి-నక్కపల్లి: ఈనెల 15 నుండి అన్ని పంచాయతీ కార్యాలయాల్లో తప్పనిసరిగా డిజిటల్ చెల్లింపులు చేపట్టాలని ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈవోపీఆర్డి వెంకటనారాయణ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. పంచాయితీల్లో డిజిటల్ చెల్లింపులపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. అభివృద్ధి పనులకు, ఆదాయ సేకరణ తదితర లావాదేవీలన్నీ తప్పని సరిగా డిజిటల్ చెల్లింపుల ద్వారానే జరగాలని సూచించారు. ఈనెల 9వ తేదీ నుండి నిర్వహించనున్న నా భూమి - నా దేశం కార్యక్రమానికి సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. సచివాలయంలో అందిస్తున్న సేవలు పై ఆరా తీశారు. ప్రజలకు సకాలంలో సేవలు అందించాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

నూతన అటవీ చట్టం రద్దుచేయాలి

ప్రజాశక్తి-మాడుగుల: నూతన అటవీ సంరక్షణ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ గురువారం నిర్వహించిన రాష్ట్ర వ్యాప్త మన్యం బందు మద్దతుగా 5 షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ మూర్తి అధ్వర్యంలో ఎం.గదబూరులో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన అటవీ హక్కుల చట్టంతో గిరిజనలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకొస్తున్న మోడీ ప్రభుత్వాన్ని అందరూ నిలదీయవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మ దేవుళ్ళు, బలిరెడ్డి నాగరాజు, జోగారావు, భూలోకమ్మ, గద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహారాజా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు మహాసభ

మహాసభలో మాట్లాడుతున్న బ్యాంకు ప్రతినిధులు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ది మహారాజా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ 23వ మహాజన సభ గురువారం సీతమ్మధారలోని క్షత్రియ కళ్యాణ మండపంలో నిర్వహించారు. సభలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.రామకృష్ణంరాజు మాట్లాడుతూ, ఈ ఆర్థిక సంవత్సరం 2023 మార్చి 31 నాటికి బ్యాంకు రూ.237.33 కోట్లు డిపాజిట్లు, రూ.166.07 కోట్ల రుణాలు ఇచ్చి, రూ.403 కోట్లు వ్యాపారం కలిగి ఉందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.4.38 కోట్ల స్థూల ఆదాయం ఆర్జించగా, రూ.1.18 కోట్లు ఆదాయపు పన్ను చెల్లించి, రూ.3.20 కోట్లు నికర ఆదాయంలో ఉన్నట్లు వివరించారు. బ్యాంక్ మూలధనం రూ.12.44 కోట్లు, రిజర్వ్‌లు, ప్రొవిజన్‌లు కలిపి రూ.14.75 కోట్లతో నికర విలువ రూ.24.55 కోట్లుగా ఉందని తెలిపారు.

2022-23 ఆర్థిక సంవత్సరానికి వాటాదారులకు 14 శాతం డివిడెండును ప్రకటించినట్లు పేర్కొన్నారు. 2024 మార్చి 31 నాటికి రూ.435 కోట్లు వ్యాపారం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

ది మహారాజా కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకును ద్వారకానగర్‌లో ప్రారంభించిన అనంతరం గాజువాక, బుచ్చిరాజుపాలెం, మధురవాడ, ఎంవిపి.కాలనీ, సుజాతనగర్, కాకినాడ భానుగుడి జంక్షన్‌లో బ్రాంచిలు ప్రారంభించినట్లు చెప్పారు. 7 శాఖలు, 40 ఎటిఎంలతో బ్యాంకు అభివృద్ధి చెందుతున్నట్లు వివరించారు. ఈ మహాసభలో ప్రత్యేకంగా సభ్యులతో స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుగా మార్పు చెందాల్సిన ఆవశ్యకత గురించి చర్చించినట్లు చెప్పారు.

సామాజిక భాధ్యతగా సభ్యుల పిల్లలకు రూ.5 వేలు చొప్పున, సిబ్బంది పిల్లలకు రూ.10 వేలు చొప్పున నగదు ప్రోత్సాహకాలు ఇచ్చినట్లు తెలిపారు. విశాఖపట్నం పబ్లిక్ లైబ్రరీకి రూ.లక్ష, లయన్స్ కేన్సర్ హాస్పిటల్‌కు రూ.లక్ష, రామానుజ పీఠానికి రూ.50 వేలు, "ఆశ్రయ నిరాశ్రయ"కు రూ.50 వేలు అందచేసినట్లు తెలిపారు. ఈ సభలో జిల్లా పూర్వ సహకార అధికారి, ప్రస్తుత విశాఖ డెయిరీ జనరల్ మేనేజర్ ఎవివిఎస్.ప్రసాద్‌ను సత్కరించారు. ఈ సభలో పైడా కృష్ణప్రసాద్, కె.శ్రీనివాసరెడ్డి, జి.మదనగోపాలస్వామి, వి.శ్రీనివాస్, ఎన్ఎన్.సత్యనారాయణ పాల్గొన్నారు.

28వ రోజుకు గిరిజనుల దీక్ష

ప్రజాశక్తి-కోటవురట్ల: అణుకు గిరిజన ప్రాంతానికి పాఠశాల, రహదారి సౌకర్యం కల్పించాలని గిరిజనులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 28వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు అప్పలరాజు మాట్లాడుతూ, అణుకు గ్రామ విద్యార్థులకు ప్రత్యామ్నాయ పాఠశాల ఏర్పాటు చేసి విద్యా వాలంటీర్ను ఏర్పాటు చేయడం, అదేవిధంగా మంచినీటి సౌకర్యం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రధానంగా రహదారి సౌకర్యం కల్పించే వరకు దీక్షను విరమించేది లేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు, సిపిఎం నాయకులు డేవిడ్ రాజు పాల్గొన్నారు.

అణుకు గిరిజనులకు మండల యూటీఎఫ్ అధ్యక్షులు జవ్వాది నర్సింగరావు ఆధ్వర్యంలో దీక్షలో పాల్గొన్న గిరిజనులకు సంఘీభావం తెలిపారు. అనంతరం వారికి నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

దీక్ష చేపడుతున్న గిరిజనులు

మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి

ప్రజాశక్తి- మాడుగుల: తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించడం రైతులకు ఎంతో అవసరమని మండల వ్యవసాయ అధికారి వాసుదేవరావు సూచించారు. గురువారం మండలంలోని జెడి పేట,కే.వల్లాపురం గ్రామాలలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు అధిక దిగుబడి వచ్చే విధంగా వ్యవసాయ పద్ధతులను మార్చుకోవాలని సూచించారు. భూసార పరీక్షలు నిర్వహించి అవసరమైన ఎరువులు మాత్రమే వాడి వ్యవసాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కళ్యాణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

25వ వార్డులో గడప గడపకూ..

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: మున్సిపాలిటీలోని 25వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ నిర్వహించారు. వార్డు వైసిపి ఇన్చార్జి దేవత అరుణ, కామేష్ దంపతుల ఆధ్వర్యంలో వార్డు ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. గత నాలుగేళ్లలో ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి అందించిన లబ్ధిని వివరించారు. వార్డులో ఒక వృద్ధురాలు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ, తనకు ప్రభుత్వ పెన్షన్ అందుతుందని, అనారోగ్యం కారణంగా తన మందులకు నెలకు రూ.4500 ఖర్చు అవుతుందని తన ఆవేదనను వెలిబుచ్చింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఇకపై ప్రతి నెలా రూ.2 వేలు తన సొంత డబ్బులు ఆమెకు పంపిస్తానని, ఆ వద్ధురాలికి ఎమ్మెల్యే గణేష్ హామీ ఇచ్చారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న కర్రి విజయలక్ష్మికి పది వేల పెన్షన్ నగదును ఎమ్మెల్యే గణేష్ అందజేశారు. వార్డు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, నూకాంబిక దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ దనిమిరెడ్డి నాగు, మున్సిపల్ కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, బేతిరెడ్డి రత్నం, పట్టణ వైసిపి అధ్యక్షుడు యాకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీనివాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ మళ్ళ గణేష్, డైరెక్టర్ లోకవరపు శారద, కార్పొరేషన్ డైరెక్టర్ చోటి, నాయకులు వీరమాచినేని శ్రీనివాసరావు, దాడి బుజ్జి, యాదగిరి శేషు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గణమ్మ, కార్యదర్శి లలిత, కణితి అన్నపూర్ణ, కొణతాల వరలక్ష్మి, అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణేష్

పంటల సాగుపై అవగాహన

ప్రజాశక్తి-రోలుగుంట: శరభవరం గ్రామంలో విఒ, ఒబిఎస్ ఆధ్వర్యంలో రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించారు. గట్లపై రైతులతో రెండవ పంట వేయించారు. 18 ఎకరాలలో బెండ, వంగ, టమోట, చెట్టు చిక్కుడు, అలసందలు, బీర, కాకర, కందులు వేశారు. వరి నాట్లతోపాటు అదనంగా గట్లు పైన కూరగాయలు, పసుపు, ఎర్రపంటలు వేయడంతో పురుగు వృద్ధి తగ్గుతుందన్నారు. దోమ వరి పంటని ఆశించవదన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రెనర్ దేవి, జ్యోతి, మోదినాయుడు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

జనసేన ప్రచార రథం ప్రారంభం

ప్రజాశక్తి -కొత్తకోట: చోడవరం నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీ ప్రచార రథాన్ని గురువారం ప్రారంభించారు. కొత్తకోట గ్రామం లోని శివ కేశవ అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో నియోజక వర్గంలో జనసేన పార్టీ జెండా తప్పక ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు మైచర్ల నాయుడు, బలిజ మహారాజు, గూనూరు మూలు నాయుడు, డిఎస్ నాయుడు, శీలం గౌతమ్, రమేష్, కిషోర్ పాల్గొన్నారు.